TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

గురువారం జూన్ 20,2024


**మహిళా కానిస్టేబుల్‌పై అత్యాచారం..**

**ఉద్యోగం నుంచి కీచక ఎస్సై**










సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 05 ఆదివారం మే 2024 పేజీలు :8 వెల :రూ 6/-


# దశలవారీగా రుణమాఫీ?

**మొదట రూ.లక్ష... తర్వాత రూ.లక్షన్నర వరకు**

**రూ.రెండు లక్షల వరకు అప్పు ఉన్న వారికి**

**తదుపరి రెండు విడతల్లో...**

**జులై మొదటి వారం నుంచి పంద్రాగస్టు వరకు**

**అమలు చేసే యోచన**

**ఒక రైతుకు.. ఐదు ఎకరాలకు మాత్రమే**

**రైతుభరోసా!**




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

వచ్చే నెల మొదటి వారం నుంచి రైతు రుణమాఫీని దశలవారీగా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అమలుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఆగస్టు 15 కల్లా రుణమాఫీని అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గత కొన్ని రోజులుగా ఆర్థిక శాఖ అధికారులతోనూ, మంత్రివర్గ సహచరులతోనూ దీనిపై విస్తృతంగా చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కేంద్రం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూపొందించిన మార్గదర్శకాలను కూడా అధ్యయనం చేసిన ప్రభుత్వం, రుణమాఫీ అమలులో కేంద్ర మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీని ప్రకారం.. సంస్థలకు ఉన్న భూములకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారికి, ప్రస్తుత, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత కేటగిరీల్లోని ఉద్యోగులు, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, చార్టర్డ్ ఎకౌంటెంట్లు.. ఇలా పలు రంగాలకు చెందిన వారు భూములపై తీసుకొన్న రుణానికి మాఫీ ఉండదు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకొన్న తర్వాత సుమారు 26 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలు చేయాల్సి రావచ్చని అంచనా వేస్తున్నారు.ఈ నెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలన్నింటిపైనా చర్చించి ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుంది.

విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జులై మొదటి వారం నుంచి దశలవారీగా అమలు చేసే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. మొదట రూ.లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేయనున్నట్లు తెలిసింది. దీనికి సుమారు రూ.ఆరు వేల కోట్లు అవసరమని సమాచారం. తర్వాత రూ.లక్షన్నర వరకు అమలు చేసే అవకాశం ఉంది. దీనికి మరో రూ.6,500 కోట్లు అవసరమని సమాచారం. ఈ రెండు దశల్లో సుమారు 16 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలవుతుందని తెలిసింది. రూ.రెండు లక్షల వరకు ఉన్న వారికి తర్వాత రెండు దశల్లో అమలు చేయనున్నట్లు సమాచారం. జులైలో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, మిగిలిన రుణ మాఫీ అమలుకు నిధులను సమీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా**

రైతుభరోసా అమలుకు సంబంధించిన మార్గదర్శకాలపైనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ లేఅవుట్ల లాంటివన్నీ మినహాయించనున్నారు. సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా దక్కాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, దీనికి తగ్గట్లుగానే మార్గదర్శకాలుంటాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా, ఒక రైతుకు ఐదు ఎకరాలకు మాత్రమే రైతుభరోసాను పరిమితం చేయనున్నట్లు తెలిసిందిరైతు రుణమాఫీకి అర్హత నిర్ధారణే మిగతా 2 పేజీలో

# మంత్రివర్గ విస్తరణ!

**నలుగురికి చోటుదక్కే అవకాశం**

**మరో 2 స్థానాలపై తర్వాత నిర్ణయం**

**ఇప్పటికే అధిష్ఠానంతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి!**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు తెలిసింది. దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ఈ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటే లభించలేదు. మరోవైపు భారాస నుంచి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వచ్చి చేరగా, మరికొందరు చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం నలుగురికి అవకాశం ఉండొచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం.



లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పించేందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. విస్తరణలో శ్రీహరికి ఎక్కువ అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

గతంలో కాంగ్రెస్‌లో ఉండి తర్వాత భాజపాలో చేరి... ఎన్నికలకు ముందు మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేలుగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, గడ్డం వివేక్‌ల పేర్లు సైతం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నా... రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేటప్పుడు ఇచ్చిన హామీ, ఆయన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి ఇన్‌ఛార్జిగా వ్యవహరించడం లాంటివన్నీ పరిగణనలోకి తీసుకోవడంతోపాటు, ఏఐసీసీ ఇచ్చిన హామీ మేరకు మిగతా 2 పేజీలో

# సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు

**అది కేసీఆర్ చేసిన విషప్రచారం..**

**గనులు కావాలంటే ఎవరైనా వేలంలో పాల్గొనాల్సిందే**

**బయ్యారం ఉక్కు కర్మాగారం సాధ్యం కాదు**

**ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు సీబీఐకి అప్పగించాలి**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

సింగరేణి ప్రైవేటీకరణ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. 2018 ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కేసీఆర్ సింగరేణి ప్రైవేటీకరణ అంటూ విషప్రచారంచేశారు తప్ప, అందులో నిజం లేదన్నారు. దిల్లీలోని తన కార్యాలయంలో ఆయన బుధవారం వివిధ అంశాలపై మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దేశంలోని ఏ ప్రభుత్వరంగ బొగ్గు సంస్థనూ తాము ప్రైవేటీకరణ చేయబోమన్నారు.

“బొగ్గు గనులను వేలం ద్వారానే కేటాయించాలని, నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దానివల్లే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తొమ్మిది రౌండ్ల వేలం నిర్వహించి.. 300 గనులను వేలం వేసింది. ఈ నెల 21న పదో రౌండ్ వేలం హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలకే ఆదాయం వస్తుంది. బొగ్గు, గనుల వేలం కారణంగా ఒడిశా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తోంది.

**ఈసారి వేలంలో పాల్గొననున్న సింగరేణి**

బొగ్గు గనులను తనకు ఇష్టం వచ్చిన వారికి ఇచ్చుకోవడానికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వేలాన్ని వ్యతిరేకించారు. అందుకే వేలంలో పాల్గొనవద్దని సింగరేణిని ఆదేశించారు. అయితే ఈసారి సింగరేణి ద్వారా వేలంలో పాల్గొంటామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మా శాఖ పూర్వ మంత్రి ప్రహ్లాద్‌జోషీకి చెప్పారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తుంది. సింగరేణికి సాయం విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేయబోదు. మిగతా 2 పేజీలో ఆ






# దశలవారీగా రుణమాఫీ?

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో :
వచ్చే నెల మొదటి వారం నుంచి రైతు రుణమాఫీని దశలవారీగా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అమలుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఆగస్టు 15 కల్లా రుణమాఫీని అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గత కొన్ని రోజులుగా ఆర్థిక శాఖ అధికారులతోనూ, మంత్రివర్గ సహచరులతోనూ దీనిపై విస్తృతంగా చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కేంద్రం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూపొందించిన మార్గదర్శకాలను కూడా అధ్యయనం చేసిన ప్రభుత్వం, రుణమాఫీ అమలులో కేంద్ర మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీని ప్రకారం.. సంస్థలకు ఉన్న భూములకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారికి, ప్రస్తుత, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత కేటగిరీల్లోని ఉద్యోగులు, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, చార్టర్డ్ ఎకౌంటెంట్లు.. ఇలా పలు రంగాలకు చెందిన వారు భూములపై తీసుకొన్న రుణానికి మాఫీ ఉండదు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకొన్న తర్వాత సుమారు 26 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలు చేయాల్సి రావచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ అంశాలన్నింటిపైనా చర్చించి ప్రభుత్వం తుది నిర్ణయానికి రానుంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జులై మొదటి వారం నుంచి దశలవారీగా అమలు చేసే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. మొదట రూ.లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేయనున్నట్లు తెలిసింది. దీనికి సుమారు రూ.ఆరు వేల కోట్లు అవసరమని సమాచారం. తర్వాత రూ.లక్షన్నర వరకు అమలు చేసే అవకాశం ఉంది. దీనికి మరో రూ.6,500 కోట్లు అవసరమని సమాచారం. ఈ రెండు దశల్లో సుమారు 16 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలవుతుందని తెలిసింది. రూ.రెండు లక్షల వరకు ఉన్న వారికి తర్వాత రెండు దశల్లో అమలు చేయనున్నట్లు సమాచారం. జులైలో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, మిగిలిన రుణ మాఫీ అమలుకు నిధులను సమీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా

రైతుభరోసా అమలుకు సంబంధించిన మార్గదర్శకాలపైనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ లేఅవుట్ల లాంటివన్నీ మినహాయించనున్నారు. సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా దక్కాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, దీనికి తగ్గట్లుగానే మార్గదర్శకాలుంటాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా, ఒక రైతుకు ఐదు ఎకరాలకు మాత్రమే రైతుభరోసాను పరిమితం చేయనున్నట్లు తెలిసింది.

### రైతు రుణమాఫీకి అర్హత నిర్ధారణే ప్రధాన ఎజెండా

### రేపు మంత్రివర్గ సమావేశం

ఈనాడు, హైదరాబాద్: రైతు రుణమాఫీకి అర్హత నిర్ధారణే ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ నెల 21(శుక్రవారం)న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. ప్రధానంగా ఇదే అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ ప్రతిపాదించడంతో.. అందుకు అవసరమైన నిధుల సేకరణ, విధి విధానాల రూపకల్పనపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఆదాయపు పన్ను చెల్లించే వారికి రుణమాఫీ వర్తింపజేయలా? లేదా? అనే కోణంలోనూ చర్చించనుంది.

# మంత్రివర్గ విస్తరణ!

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో
లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు తెలిసింది. దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ఈ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రివర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటే లభించలేదు. మరోవైపు భారాస నుంచి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వచ్చి చేరగా, మరికొందరు చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం నలుగురికి అవకాశం ఉండొచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం.

లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముదిరాజ్‌లకు ప్రాతినిధ్యం కల్పించేందుకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. విస్తరణలో శ్రీహరికి ఎక్కువ అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

గతంలో కాంగ్రెస్‌లో ఉండి తర్వాత భాజపాలో చేరి... ఎన్నికలకు ముందు మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేలుగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, గడ్డం వివేక్‌ల పేర్లు సైతం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నా... రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరేటప్పుడు ఇచ్చిన హామీ, ఆయన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి ఇన్‌ఛార్జిగా వ్యవహరించడం లాంటివన్నీ పరిగణనలోకి తీసుకోవడంతోపాటు, ఏఐసీసీ ఇచ్చిన హామీ మేరకు మంత్రివర్గంలో చోటు లభించవచ్చనే ప్రచారం జరుగుతోంది. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ పేరు సైతం వినిపిస్తోంది. పార్టీలో చేరేముందు ఆయనకు హామీ ఇచ్చారనే ప్రచారం ఉంది. వివేక్ కుమారుడు వంశీకృష్ణ పెద్దపల్లి నుంచి ఎంపీగా గెలిచారు. వివేక్ సోదరుడు గడ్డం వినోద్ సైతం ఎమ్మెల్యేగా ఉన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యేగా ఉన్న ప్రేమసాగర్‌రావు పేరు కూడా బలంగా వినిపిస్తోంది. వివేక్ లేదా ప్రేమసాగర్‌రావులలో ఒకరికి అవకాశం ఉండొచ్చని తెలుస్తోంది.

ఉమ్మడి నిజామాబాద్ నుంచి సీనియర్ నాయకుడు, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరు కూడా గట్టిగానే వినిపిస్తోంది. ఆయనకు ప్రభుత్వం ఏర్పాటు సమయంలోనే అవకాశం ఉంటుందని భావించినా సామాజిక సమీకరణాల్లో చోటు లభించలేదు.

ప్రస్తుత మంత్రివర్గంలో మైనార్టీల నుంచి సైతం ఎవరూ లేరు. దాంతో ఆ వర్గం నుంచి ఒకరికి అవకాశం ఉండొచ్చని తెలుస్తోంది. ఎస్టీల నుంచి ఒకరికి అవకాశం ఉండొచ్చని సమాచారం.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి కూడా ఒకరికి అవకాశం కల్పించవచ్చని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మొత్తం మీద తాజా విస్తరణలో నలుగురికి అవకాశం ఉంటుందని, రెండు స్థానాలను ఖాళీగా పెట్టి కొంతకాలం తర్వాత భర్తీ చేయవచ్చని తెలుస్తోంది.

## మహిళా కానిస్టేబుల్‌పై అత్యాచారం.. ఉద్యోగం నుంచి కీచక ఎస్సై తొలగింపు

మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో
సమాజానికి రక్షణ కల్పించాల్సిన స్థానంలో ఉండి.. తోటి ఉద్యోగినిపైనే అత్యాచారానికి ఒడిగట్టి పోలీసు శాఖ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చాడో ఎస్సై. గతంలోనూ మహిళలను లైంగికంగా వేధించిన సంఘటనలు ఉండడంతో ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి.. అతడిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ ఓ మహిళా హెడ్ కానిస్టేబుల్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళేశ్వరంలో లక్ష్మీ పంప్‌హౌస్ సమీపంలోని పాత పోలీస్ స్టేషన్ పరిధిలో తమకు కేటాయించిన గదుల్లో పోలీసులు నివసిస్తున్నారు. ఈ నెల 15న ఆ మహిళా హెడ్‌కానిస్టేబుల్ విధులు ముగించుకుని రాత్రి 10 గంటలకు తన గదికి వెళ్లారు. అదే భవనం రెండో అంతస్తులో నివసిస్తున్న భవానీసేన్ రాత్రి ఒంటి గంట దాటిన తర్వాత కిటికీని తొలగించి ఆమె గదిలోకి ప్రవేశించాడు. ఆమె ప్రతిఘటించగా.. సర్వీసు రివాల్వర్‌తో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. భయభ్రాంతులకు గురైన ఆమె.. తన భర్తతో చర్చించి మంగళవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో భవానీసేన్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. దాదాపు 20 రోజుల కిందట కూడా కాలు జారి కింద పడిపోయానంటూ ఎస్సై ఆమెను తన గదికి పిలిపించుకుని అత్యాచారయత్నం చేయబోగా.. ఆమె తప్పించుకున్నట్లు తెలిసింది.

### ఎస్సై అరెస్టు.. రిమాండ్

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఈ ఉదంతంపై ఎస్డీపీవో సంపత్‌రావుతో విచారణ చేయించారు. ఇందుకోసం ముగ్గురు డీఎస్పీలు, ఐదుగురు సీఐలు, భారీ బందోబస్తు మధ్య విచారణ చేసినట్లు సమాచారం. ఎస్సై వద్ద ఉన్న సర్వీసు రివాల్వర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. మంగళవారం రాత్రి 1.30 గంటల సమయంలో భవానీసేన్‌ను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఉదయం భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపర్చారు. కోర్టు రిమాండ్ విధించడంతో అతడిని కరీంనగర్ జైలుకు తరలించారు.

# సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు



మొదటిపేజీ తరువాయి

అక్షరవిజేత, ఏపీ స్టేట్ బ్యూరో
సింగరేణి ప్రైవేటీకరణ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. 2018 ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కేసీఆర్ సింగరేణి ప్రైవేటీకరణ అంటూ విషప్రచారంచేశారు తప్ప, అందులో నిజం లేదన్నారు. దిల్లీలోని తన కార్యాలయంలో ఆయన బుధవారం వివిధ అంశాలపై మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దేశంలోని ఏ ప్రభుత్వరంగ బొగ్గు సంస్థనూ తాము ప్రైవేటీకరణ చేయబోమన్నారు. “బొగ్గు గనులను వేలం ద్వారానే కేటాయించాలని, నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దానివల్లే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తొమ్మిది రౌండ్ల వేలం నిర్వహించి.. 300 గనులను వేలం వేసింది. ఈ నెల 21న పదో రౌండ్ వేలం హైదరాబాద్‌లో ప్రారంభం కాబోతోంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలకే ఆదాయం వస్తుంది. బొగ్గు, గనుల వేలం కారణంగా ఒడిశా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల ఆదాయం వస్తోంది.

### ఈసారి వేలంలో పాల్గొననున్న సింగరేణి

బొగ్గు గనులను తనకు ఇష్టం వచ్చిన వారికి ఇచ్చుకోవడానికే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వేలాన్ని వ్యతిరేకించారు. అందుకే వేలంలో పాల్గొనవద్దని సింగరేణిని ఆదేశించారు. అయితే ఈసారి సింగరేణి ద్వారా వేలంలో పాల్గొంటామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మా శాఖ పూర్వ మంత్రి ప్రహ్లాద్‌జోషీకి చెప్పారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తుంది. సింగరేణికి సాయం విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేయబోదు. ఆ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి 51%, కేంద్రానికి 49% వాటా ఉంది కనుక.. రోజువారీ పరిపాలనాధికారాలన్నీ తెలంగాణ ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయి. ఎండీని వాళ్లే నియమిస్తారు. కేంద్ర జోక్యం 1% కూడా ఉండదు. సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైటీకరిస్తోందని కేసీఆర్ ఇదివరకు అసత్యాలు ప్రచారం చేశారు. మెజార్టీ వాటా రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్నప్పుడు కేంద్రం దాన్ని ఎలా ప్రైవేటీకరించగలుగుతుంది? దేశంలోని 12 ప్రభుత్వరంగ సంస్థల్లో దేన్నీ ప్రైవేటీకరించిన దాఖలా లేదు. సింగరేణి ప్రైవేటీకరణ జరగదని 100% భరోసా ఇస్తున్నా.

బయ్యారంలో ఇనుప ఖనిజం నాణ్యత చాలా తక్కువ. దాని ఆధారంగా స్టీల్‌ప్లాంట్ పెట్టడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు నాలుగు కమిటీలు చెప్పాయి. అలాంటప్పుడు ఉక్కు కర్మాగారం ఎలా పెడతాం? బయ్యారంలో రాష్ట్ర ప్రభుత్వమే స్టీల్ ప్లాంటు కడుతుందని కేసీఆర్ 2018 ఎన్నికలకు ముందు ప్రచారం చేశారు. ఆ తర్వాత ఐదేళ్లలో ఎందుకు కట్టలేదో ఆయన చెప్పాలి.

### రెండు పదవులు కష్టమని పార్టీకి చెప్పాను

నన్ను రెండు పదవుల్లో కొనసాగించడమా? లేదా? అన్నది పార్టీ ఇష్టం. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నన్ను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా తాత్కాలికంగానే నియమించారు. రెండు పదవులు కష్టమని పార్టీ పెద్దలకు చెప్పాను. ఇప్పటికే నాకు జమ్మూకశ్మీర్ బాధ్యతలు అప్పగించినందున అక్కడ ఎన్నికలు పూర్తయ్యేంతవరకు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. తెలంగాణ భాజపా అధ్యక్ష మార్పిడి ఎప్పుడు ఉంటుందో తెలియదు. ప్రస్తుతం చాలా రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల్ని నియమించాల్సి ఉంది. తెలంగాణలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లపై దర్యాప్తు జరగాల్సిందే. కేసీఆర్ తప్పు చేయనప్పుడు జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ముందు హాజరవడానికి అభ్యంతరం ఎందుకు?

### విచారణలపై రేవంత్ సర్కారు నాన్చుడు ధోరణి

ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడింది రాష్ట్ర పోలీసులే. వారిమీద మళ్లీ రాష్ట్ర పోలీసులే దర్యాప్తు చేయడం వల్ల న్యాయం జరగదు. కాబట్టి సీబీఐ, లేదా హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో దర్యాప్తు జరపడం అవసరం. బొగ్గు కుంభకోణంపై గతంలో సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరగడంవల్లే దోషులు జైలుకెళ్లారు. అందువల్ల ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ హైకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలి. రాష్ట్రంలో గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తోంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అవకతవకలపై సిటింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే బాగుండేది.

### విశాఖ స్టీల్, పోలవరం ప్రాజెక్టులకు సాయం

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దస్త్రంలో ప్రస్తుతం ఏమీ కదలిక లేదు. దాన్ని కొనుగోలు చేసేంత పెద్ద సంస్థలు కనిపించడంలేదు. ఇప్పట్లో దాని ప్రైవేటీకరణ జరగదు. కార్మికులు, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆ సంస్థ నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం త్వరలో రూ.3 వేల కోట్లు మంజూరు చేసే అవకాశం ఉంది. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు, ఇనుప ఖనిజాలు కేటాయించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. మా మంత్రిత్వశాఖలతో మాట్లాడి అందుకు అవకాశం ఉందా? అని

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 20,2024
హైదరాబాద్

## దివంగత జర్నలిస్టు అశోక్ కుటుంబానికి ఏలూరు టైమ్స్ యాజమాన్యం ఆర్థిక సహాయం



అక్షర విజేత: చింతలపూడి

చింతలపూడి గుండెపోటుతో మరణించిన విలేకరి అశోక్ కుటుంబానికి ఎడిటర్ శ్రీనివాస్ 15 వేల రూపాయల ఆర్థిక సహాయం చింతలపూడి ప్రెస్ క్లబ్ సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్ మాట్లాడుతూ సేవలు వినియోగించుకొని మరణానంతరం పట్టించుకోకుండా వదిలేసిన సందర్భాలు మనం చూసామని, కానీ ఏలూరు టైమ్స్ సంస్థ వారు తమ సంస్థలో పనిచేసిన తమ కుటుంబ సభ్యుని గుర్తుంచుకొని దివంగతుడైన అశోక కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రయత్నంలో భాగంగా ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమని దీనిని బట్టి ఆ సమస్య యొక్క ఆదరాభిమానాలు అశోక పొందగలిగాడని చెప్పవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఆజాద్, జిన్నా, ముక్తేశ్వరరావు, కృపావరం, వెంకటేశ్వరరావు, సంజయ్ పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి బీరువా అందజేత



అక్షర విజేత సిద్దిపేట

సిద్దిపేటలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భారత్ నగర్ లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒక దాత ఆర్థిక సహాయంతో పర్మినెంట్ ప్రాజెక్టు కింద బీరువా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మర్యాల వాణి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నేతి వేణు కుమార్, రీజియన్ ఛైర్పర్సన్ మాంకల శ్రీనివాస్, పుల్లూరి శ్రీనివాస్,ఉమారాణి, మర్యాల వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఏఆర్ కానిస్టేబుల్ హరి




అక్షర విజేత సిద్దిపేట

రామక్కపేట గ్రామానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ఏ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ హరి, వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చికిత్స ఆమె యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంవత్సరం జూన్ 19 వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు,పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 93 మంది రక్తదానం చేయడం జరిగింది.




## రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షర విజేత దేవరకొండ రూరల్ :-

రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా భారత దేశంలో పర్యటించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజా సంరక్షణకు కృషి చేసినటువంటి మహానాయకుడు రాహుల్ గాంధీ .

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడుతూ యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న నాయకుడు అని కొనియాడారు..

అనంతరం పట్టణంలో మహాలక్ష్మి మహిళా మండలి వసతి గృహనికి సందర్శించి వయోవృద్ధ స్త్రీలను పండ్లు పంపిణీ చేశారు.

లి రాహూల్ గాంధీ జన్మదినం సందర్భంగా వయో వృద్దులకు నిధులు లేక ఆగిపోయిన వసతి గృహ పనులను తన సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చి సంబంధించిన అధికారులను ఫోన్లో ఆదేశించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షర విజేత బాన్సువాడ నియోజకవర్గ ప్రతినిధి

పార్లమెంట్ ఎలక్షన్ కన్నా ముందు వచ్చి కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి లీడ్%ట% తెచ్చారని వస్తారా..... పార్లమెంట్ ఎలక్షన్ కన్నా ముందు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వాళ్లంతా దొంగలు అని అన్న పోచారం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఈ దొంగల ముఠాకి లీడర్ అవ్వడానికి వస్తానంటున్నావా లేకపోతే ఏం అవడానికి వస్తావు. తిమ్మాపూర్ ఆలయ పున ప్రారంభించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రికి కేసీఆర్ ఇచ్చిన మాటను మీరు మర్చిపోయారా ఈ సందర్భంగా గుర్తు చేశారు. నా ప్రాణం ఉన్నంతవరకు నేను మీతోనే ఉంటాను. నా బాన్సువాడ నియోజకవర్గానికి అభివృద్ధికి సహకరించిన మీతోనే నా చివరి శ్వాస వరకు ఉంటాను అని అన్నారు అది మర్చిపోయారా. పత్రిక ముఖాన వస్తున్న కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారు అనే విషయాన్ని మీరు ఎందుకు ఖండిస్తలేరు అని మేము ప్రశ్నిస్తున్న. నిజంగా కాంగ్రెస్ పార్టీని అంటే చిత్తశుద్ధి ఉంటే ఎంపీ ఎలక్షన్ల కన్నా ముందు వచ్చి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారి మెజార్టీతో గెలిపించేవారు. మీ స్వార్థం కోసం కే పార్టీలో జాయిన్ అవుతాం అనుకుంటున్నారు. బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ సభ్యులు గౌరవ నీయులు పోచారం శ్రీనివాసరెడ్డి గారు 1983 లో కాంగ్రెస్ లో ఉండి పదవులు అనుభవించి తర్వాత టిడిపి లో చేరి పదవులు ,అధికారం అనుభవించి 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరి పదవులు అధికారం అనుభవించి ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు కావడం తో ఈయన కు అధికారం పదవి లేకపోయే సరికి అల్లాడిపోతున్న మ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గారు ఖబడ్దార్. మీరు నియోజకవర్గం లో ఎవ్వరికీ ముందుకు పోనివ్వకుండా అడ్డుకున్నారు.కాంగ్రెస్ పార్టీ లోకి రావడానికి అర్హత లేదు రానివ్వము అని మా మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తల సాక్షిగా చెబుతున్నాను అని మాట్లాడడం జరిగింది.

## వరి నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు

అక్షర విజేత, కొమురవెల్లి:






సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రి ముచ్చల గ్రామంలో బుధవారం రోజున వరి పంట నారుమడులను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం వరి పంట నారుమడి దశలో ఉంది ఇప్పటినుండే జాగ్రత్త చర్యలు చేపట్టాలి. ఒక ఎకరా సరిపోయి నారుమడికి ఒక కిలో యూరియా ఒక కిలో పొటాష్ వేసుకోవాలి. అదేవిధంగా నారుమడిలో మొగిపురుగు (వరి కాండం తులసి పురుగు) కనిపించినట్లయితే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి. ఒక ఎకరా సరిపోయే నారు మడికి 400 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3%+% చల్లుకోవాలి. నారుమడిలో కలుపు నివారణకు బిస్ పైరిబాక్ సోడియం అనే కలుపు మందును లీటర్ 0.5 %ఎత్రీ% కలిపి విత్తిన 8 నుండి 10 రోజుల సమయంలో పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా జీలుగా సాగును సందర్శించడం జరిగింది. జీలుగా సాగు చేసే రైతులు 50 శాతం పూత దశలో జీలుగును నేలలో కలియదున్నాలి. ఇలా చేయడం వలన భూమి యొక్క సారం పెరుగుతుంది, నేల యొక్క చౌడు శాతం తగ్గుతుంది.

## పోలీస్ జాగిలం ద్వారా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా





అక్షర విజేత సిద్దిపేట

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు గుర్తించడంలో శిక్షణ పొందిన నార్కోటిక్స్ డాగ్స్ ద్వారా జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద మరియు వాహనాల తనిఖీలలో డాగ్స్ తో శూన క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. గంజాయి ఇతర మత్తు పదార్థాల స్మెల్ రాగానే డాగ్ పసిగట్టి వెంటనే తెలియపరుస్తుంది. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ మరియు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డాగ్స్ తో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగింది. అమ్మే వారిపై కొనే వారిపై ప్రత్యేకంగా పెట్టడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.జిల్లాలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన ఎలాంటి సమాచారం డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వాటి పేర్లు గోప్యంగా ఉంచడంతోపాటు నగదు రివార్డు కూడా అందజేస్తామని కమిషనర్ తెలిపారు.

## సిద్దిపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని దానిని ఎవరు అడ్డుకోలేరని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. రాహుల్ గాంధీ జన్మదినం కార్యక్రమంలో బుధవారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రి ముందు అన్నదాన కార్యక్రమం రోగులకు పండు పంపిణీ భారీ కేక్ కటింగ్ ను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తు ఇమామ్ మాట్లాడుతూ మిత్రపక్షలతో గద్దెనిక్కిన బిజెపి ప్రభుత్వం ఎప్పుడు కోల్పోతుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ప్రజలు విశ్వసించారని గతంతో పోల్చితే కాంగ్రెస్ సీట్లు పెరిగాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నైతికంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. బందుల తిరిగి పైకి లేస్తామని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. మతం పేరుతో దేశ ప్రజలను మోడీ సెంటిమెంటులా వాడుకున్నారని అన్నారు. పదేళ్లపాటు కార్పోరేట్లకు దోచిపెట్టిన మోడీ ఇప్పుడు కూడా వారికే కొమ్ము కాస్తున్నాడని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యార్థులను ఆగం చేసేలా నీట్ లీకేజీ చేసిందని అన్నారు. దేశంలో 24 లక్షల మంది విద్యార్థులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉందని అన్నారు. నీట్ పరీక్షల్లో మళ్లీ నిర్వహించాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కెసిఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పుల కూపంగా మార్చారని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాడితే పదేళ్లపాటు జరిగింది శూన్యమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. అన్ని వర్గాల వారిని ప్రోత్సహిస్తూ సమానం చేస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. మరో పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్ని వర్గాల వారికి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికలలోపు మోడీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి చంద్రం గంప మహేందర్ ముద్దం లక్ష్మి కౌన్సిలర్ రియాజుద్దీన్ బుచ్చిరెడ్డి తప్పెట శంకర్ గయాజుద్దీన్ గ్యాదారి మధు. రషాద్. కవిత వనజ రిహాన్ స్వప్న తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విజేత
గురువారం జూన్ 20,2024
హైదరాబాద్
అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION



## పోచారం శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.



అక్షర విజేత నసర్లబాద్
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వివిధ దినపత్రికలో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టుగా వస్తున్న వార్తలను పోచారం శ్రీనివాస్ రెడ్డి ఖండిస్తున్నాము . వచ్చిన వార్తలు నిజమని చెబుతున్నాము ..పోచారం శ్రీనివాస్ రెడ్డి మాకు వద్దు అని మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కమిటీల తీర్మానం చేయడం జరిగింది . ఇట్టి తీర్మానాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆమోదించడం జరిగింది. బస్టాండ్ దగ్గర పోచారం శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మను దాహనం చేశారు. . ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షుడు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చెరిపల్లి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులుకు ఘన సన్మానం



అక్షరవిజేత, దేవరకొండ
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దేవరకొండ యందు ఇటీవల పదోన్నతి పొందిన చెరిపల్లి శ్రీనివాసులు గజిటెడ్ ప్రధానోపాధ్యాలుగా భాద్యతలు చేపట్టిన సందర్భంగా పద్మశాలి ప్రొఫెషనల్, ఆఫీసియల్ అసోసియేషన్ దేవరకొండ తరపున శాలువతో వారిని సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా పోపా అధ్యక్షులు పగిడిమర్రి సత్యమూర్తి, కార్యదర్శి రావిరాల నాగరాజు, కోశాధికారి కర్నాటి పండరినాద్ మాట్లాడుతూ పదోన్నతి పొంది పూర్వం చదువుకున్న పాఠశాలకు ప్రధానోపాధ్యాలుగా రావడం గొప్ప అదృష్టం అన్నారు. ఉపాధ్యక్షులు అంకం చంద్రమౌళి, ఫాస్ట్ పోపా అధ్యక్షులు వనం బుచ్చయ్య మాట్లాడుతూ పాఠశాలని ఉన్నత స్థాయికి తీసుకవెళ్ళాలి. అందరికి ఈ అవకాశం దొరకదు అన్నారు. ఈ కార్యక్రమంలో ముసిని వీరయ్య, చిలుకూరు శ్రీనివాసులు, నక్క కొండయ్య, ఆకులపల్లి ఐజాక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎస్పీ కోటిరెడ్డిని సన్మానించిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా ఎస్పీగా చాలా కాలం శాంతి భద్రతలను పటిష్టంగా కాపాడి తన విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా పనిచేసిన కోటి రెడ్డి ఇక్కడి నుంచి బదిలీ అయి మేడ్చల్ జిల్లా డీసీపీగా వెళుతున్న సందర్భంగా ఆయనకు తన అధికారిక నివాసంలో కలిసి వీడ్కోలు ధన్యవాదాలు తెలియజేస్తూ సైబరాబాద్ పరిధిలోనే డీసీపీగా పదవి పొందినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తానం నరసింహ టీవీ9 రిపోర్టర్ బస్వరాజ్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతో స్థానిక సంస్థలకు మళ్లీ మంచి రోజులు: ప్రత్తిపాటి

### ప్రత్తిపాటికి శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా దంపతులు







అక్షర విజేత చిలకలూరిపేట
ప్రజా ప్రభుత్వంతో రాష్ట్రంలోని స్థానిక సంస్థలు అన్నింటికీ మళ్లీ మంచి రోజులు వచ్చాయన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. వైకాపా అయిదేళ్ల పాలనలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు, గాడి తప్పిన పాలన అంతా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో తిరిగి పట్టాలెక్కడం, చక్కబడడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. పైగా ఉపముఖ్యమంత్రి పవన్ వద్దనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ఉండడం ఇప్పుడొక గొప్ప అవకాశంగా అభివర్ణించారాయన. బుధవారం ప్రత్తిపాటిని ఆయన నివాసంలో జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఆమె భర్త సురేశ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్కను అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానే క్రిస్టినా దంపతులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు ప్రత్తిపాటి పుల్లారావు. బీఆర్ఐజీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులతో కలిసి ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య అధికారులు, సిబ్బంది, ఏఐటీయూసీ ప్రతినిధులు ప్రత్తిపాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల పరిపాలనకు కేంద్ర బిందువైన జిల్లా పరిషత్తు కార్యాలయం ద్వారా గ్రామాల అభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. పల్నాడు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సమష్టి కృషితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి మరింత అభ్రివద్ధిని సాధించాలని ఆకాంక్షించారు ప్రత్తిపాటి. సాధ్యమైనంత వేగంగా జడ్పీ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారందర్నీ కోరారు. జడ్పీ నిధులతో ఉమ్మడి జిల్లాలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని... ఆ అవకాశాన్ని అధికారులంతా ఉపయోగించుకుని ప్రజలకు మేలుచేయాలన్నారు.

## మా భూమిని మాకు కేటాయించండి ముదిరాజ్ సంఘ సభ్యులు



అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ లకు లింగంకుంట ప్రాంతంలోని 984 సర్వే నెంబర్లో మొత్తం 14 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది ఇందులోనుండి ముదిరాజ్ సంఘానికి 11 ఎకరాల 20 గుంటలు 1980లో ప్రభుత్వం కేటాయించింది. అప్పటి పరిస్థితుల దృష్ట్యా సంఘానికి చెందిన కొంతమంది పెద్దమనుషుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించిన అప్పటి కుల పెద్దలు. గత 40 సంవత్సరాల నుండి సదరు భూమిని ముదిరాజ్ సంఘ సభ్యులు అందరూ వారికి తోచిన విధంగా సాగు చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఆ భూమిలో నానారకాల పండ్ల చెట్లు ఉపాధి హామీ పథకం ద్వారా నాటుకున్నారు. ఇక్కడ వరకు సజావుగానే సాగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరణి వలన సమస్యలు తలెత్తాయి. అప్పటివరకు అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ముదిరాజ్ సంఘ సభ్యులలో రైతుబంధు పథకం ద్వారా వస్తున్న డబ్బులు పట్టాదారుల అకౌంట్లో పడడంతో పట్టాదారులలో స్వార్థం రేకెత్తింది. వారి స్వార్థపూరిత ఆలోచనతో అప్పటివరకు లింగంకుంటలోని 984 సర్వే నెంబర్లలో గల 11 ఎకరాల 20 గుంటలపై పట్టాదారులకు ఆశ కలిగింది. దీంతో పట్టాదారులు అప్పటివరకు సంఘం డబ్బులతో అభివృద్ధి చేసిన స్థలాన్ని తమదిగా భావిస్తూ పట్టాలు మాపైనే ఉన్నాయి కాబట్టి ఆ స్థలం మాకే చెందుతుందని వితండవాదాన్ని ఎత్తుకున్నారు. అప్పటివరకు సంఘం డబ్బులు ఆ భూమిపై ఖర్చు పెడుతున్న మౌనంగా ఉన్న పట్టాదారులు భూమిని మరింత అభివృద్ధి చేద్దామని ఆలోచన సంఘ సభ్యులకు రావడంతో పట్టాదారులు తమ నిజ స్వరూపాన్ని బయటపెట్టారు. ఉన్నత విద్యావంతులు మా సంఘంలో ఉన్నారని వారిపై గంపెడాశలు పెట్టుకున్న ముదిరాజులకు ఆ ఉన్నత విద్యావంతుడు తాను సంఘానికి ద్రోహం చేయడమే కాకుండా... మరికొంతమందిని తన వెంట తిప్పుకుంటూ వారి ద్వారా ముదిరాజ్ సంఘానికి ద్రోహం తలపెట్టారు. గతంలో దాదాపుగా 200 కుటుంబాలకి చెందిన ముదిరాజ్ లు ఆ స్థలంలో ఉమ్మడి వ్యవసాయం చేస్తూ అభివృద్ధి పనులు చేశారు. 1980 నుండి ముదిరాజ్ సంఘానికి చెందిన డబ్బులు ఆ సర్వే నెంబర్ లో గల భూమికి ఖర్చు పెట్టారు. ఇదంతా పట్టాదారుల సమక్షంలోనే జరిగింది. అయినప్పటికీ పట్టాదారుల స్వార్థం మూలంగా నేడు ముదిరాజ్ సంఘానికి చెందిన 200 కుటుంబాలు రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. గత రెండు సంవత్సరాల నుండి ఆ భూమిని డెవలప్మెంట్ చేయడం కోసం ముదిరాజ్ సంఘానికి చెందిన 200 కుటుంబాలు దాదాపుగా కోటి రూపాయలు ఖర్చు చేశాయి. అయినప్పటికీ స్వార్థపూరిత మనస్తత్వాలు కలిగిన పట్టాదారులు ముదిరాజ్ కులస్తులందరిని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తహసిల్దార్ ఆఫీస్ ల చుట్టూ తిప్పిస్తూ పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇదే విషయంపై బుధవారం ముదిరాజ్ సంఘానికి చెందిన 200 కుటుంబాలు స్థానిక ఎమ్మార్వో సురేష్ కి తమ గోడు విన్నవించుకుంటూ వినతి పత్రం అందించారు. రెండు వందల కుటుంబాలకు చెందిన ముదిరాజులకు న్యాయం చేయాలని తహసిల్దారుని కోరారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ జడ్పిటిసి సభ్యులు గుండం నరసయ్య ఎంపీటీసీ సభ్యులు గుండెలి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గజ్జల రాజు డీటి నరసింహులు పిట్ల రాంగోపాల్ పుల్లూరి రవి పిట్ల విటల్ నీరటి సత్యనారాయణ రంజాని రమేష్ అబ్రమేని దేవేందర్ కట్ట నరసింహులు అనమేని సాయిలు బద్ద వెంకటి లతో పాటు ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలోఐ సి డి స్ సూపర్వైజర్ తిప్పర్తి రాద ఆధ్వర్యంలో దోన్యాల అంగన్వాడి సెంటర్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలు నిండిన ఐదు సవంత్సరాలలోపు ఉన్న ప్రతి పిల్లలని అంగన్వాడీలో చేర్పించాలని తెలిపారు అంగన్వాడీలో ప్రైవేటు బడులకు దీటుగా ఇంగ్లీషు బోధన మరియు బుక్స్ యూనిఫార్మ్స్ ఇస్తున్నామని తెలిపినారు అలాగే పిల్లలు పోషణ లోపం లేకుండా వారి ఆరోగ్యము మానసిక శారీరక ఎదుగుదలను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని తెలిపినారు. గ్రామంలో ఉన్నటువంటి సున్నా నుండి ఐదు సంవత్సరాల వరకు ప్రతినెల టీచరు వారి బరువులు తీసినప్పటికీ ఈరోజు స్పెషల్ డ్రైవ్ కింద అందరిని బరువులు ఎత్తులు తీసి వారి పోషణ స్థితిని తల్లులకు తెలపడం జరిగినది. తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల పోషణ స్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కే బుచ్చమ్మ , కే శోభ, ఆర్ మంజులతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

అక్షర విజేత కృష్ణ
కృష్ణ మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు అలుపెరగకుండా పాదయాత్ర చేసిన ధైర్య శీలి, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, అభిమాన నాయకులు, ప్రజా నేత శ్రీ. రాహుల్ గాంధీ కు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత జన్మదిన వేడుకలు.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాయ బారేలి ఎంపీ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి మాట్లాడుతూ బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని అన్నారు దేశం కోసం స్వతంత్రం యుద్ధంలో అమరులైన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని రాజ్యాంగ పరిరక్షణ కోసం దేశంలోని అన్ని పార్టీలను ఏకతాటిపై తీసుకొచ్చిన నాయకుడు భారత్ జూడో యాత్ర ద్వారా తనదైన గుర్తింపును దేశంలో తెచ్చుకున్నారనీ . గాంధీ వారసుడిగా రాజకీయాలకు వచ్చి రాహుల్ తనదైన మార్పుతో దేశ రాజకీయాల్లో చట్టం తిప్పుతున్నారని మొన్నటి లోక్సభ ఎన్నికలలో విపక్షాలను ఏకతాటిపై తెచ్చి అత్యంత బలమైన శక్తిగా ఉన్న బిజెపిని సమర్ధవంతంగా కట్టడి చేయగలిగిన నేతగా రాహుల్ గాంధీ నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి కైసర్ ఖాన్,కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, కోట్ల జగదీష్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 20,2024
హైదరాబాద్

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుక.



అక్షర విజేత తల్లాడ: తల్లాడ పట్టణంలో స్థానిక మట్టమ్మ భోజనం హోటల్ నందు బుధవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుక ఘనంగా నిర్వహించారు. తల్లాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంత అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,విభజన నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్ వినియోగదారుల నుంచి డబ్బులు దండుకుంటున్న వ్యాపారస్తులు



అక్షరవిజేత, శ్రీశైలంప్రాజెక్ట్ : శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో అధిక ధరలకు బ్లాక్ లో పెట్రోల్ విక్రయిస్తూ వాహనదారుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్న వ్యాపారస్తులు. సున్నిపెంటలో పెట్రోల్ బంక్ లేకపోవటంతో కొందరు వ్యాపారులు దీన్ని ఆసరాగా చేసుకొని శ్రీశైల దేవస్థానంలో ఉన్న పెట్రోల్ బంకుల నుంచి క్యాన్ లలో పెట్రోల్ నింపుకొని వచ్చి లీటర్ బాటిళ్లల్లో పోసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. శ్రీశైల దేవస్థానం పెట్రోల్ బంకులో లీటర్ పెట్రోల్ రూ.110,లు ఉండగా వ్యాపారస్తులు లీటర్ బాటిళ్లల్లో పెట్రోల్ 50ఎంఎల్ తగ్గించి 125 నుంచి 130 రూపాయల వరకు అమ్ముతున్నారు.2 లీటర్ల బాటిల్ పై 70 ఎంఎల్,5 లీటర్ల క్యాన్ పై 100 ఎంఎల్ పైగా పెట్రోల్ తగ్గించి ఒక్కొక్క షాపులో ఒక్కొక్క విధమైన ధరలకు విక్రయిస్తూ ప్రజల వద్ద నుండి డబ్బులు దండుకుంటున్నారు. ఒక లీటర్ పెట్రోల్ పై 15 నుంచి 20 రూపాయలు అదనంగా దోచుకుంటున్నారని పెట్రోల్ వినియోగదారులు వాపోతున్నారు. బ్లాక్ లో అధిక ధరలకు పెట్రోల్ అమ్ముతున్న వారిపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కేకే ఓసీ లో.ఆర్. వి .ఆర్ .కంపెనీ ఆపరేటర్ల జీతాల సమస్యపై సమావేశం



అక్షర విజేత మందమర్రి ఈరోజు మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి కార్యాలయం లో కేకే ఓ సీ లో ఆర్ వి ఆర్ కంపనీ ఆపరేటర్ల జీతాలు సమస్యలపై సమావేశం నిర్వహించడం జరిగినది దీనిలో ముఖ్య అతిథులు ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి అక్బర్ అలి. మాట్లాడుతూ వాల్వో ఆపరేటర్ లకు పనికి సమాన వేతనాలు ఇవ్వాలని మాట్లాడారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున సమ్మె నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో సలేంద్ర సత్యనారాయణ మందమరి బ్రాంచ్ సెక్రటరీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ మందమరి కాంట్రాక్ట్ వర్కర్స్ సెక్రటరీ జెట్టి మల్లయ్య అసిస్టెంట్ సెక్రటరీ వెల్లి ప్రభాకర్ ఫిట్ సెక్రటరీ రాజేష్ యాదవ్ ఆర్ .కె .పి .బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ ఇప్పకాయల లింగయ్య కేకే ఓ సి. కాంట్రాక్ట్ వర్కర్స్ ఫిట్ సెక్రెటరీ గోలేటి రాజకుమార్ మరియు యాదన్న రాయమల్లు తదితర ఆర్ వి ఆర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం అవగాహన



అక్షర విజేత మరిపెడ:- ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు. డాక్టర్ రవి మాట్లాడుతు కేంద్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సికిల్ సెల్ అనిమియాను నిర్మరులించడానికి ఎంతగానో కృషచేస్తున్నాయి. సికిల్ సెల్ అనామియా అనేది ఒక వంశ్యానుగత రక్త రుగ్మాత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్ర రక్త కణాలు గుండ్రని ఆకారం లో ఉంటాయి. ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరంమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువుని సరఫరా చేస్తుంటాయి. అయితే కొంత మంది లో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్ర రక్త కణాలు కొడవలి (సికిల్ ) ఆకారం లోకి మార్పు చెందుతాయి.ఈ సికిల్ సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికి ల్ సెల్ గాను, ఒకటి మాములుగాను ఉన్నట్లయితే అటువంటి వారిని సికి ల్ సెల్ క్యారి యర్లు అంటారు. వీళ్ళకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవు. అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లయి తే వారికి పుట్టే పిల్లలకు రక్తకణం లోని రెండు జన్యు వులు వంపు తిరిగి ఉంటాయి. అటువంటి పిల్లలకు పుట్టుకతోనే సమస్య లు మొదలవుతాయి. సాధారణ రక్త కణాల జీవితం 120 రోజులైతే సికిల్ సెల్ రక్తకణాల జీవిత కాలం 20-25 రోజులు మాత్రమే. అందువల్ల వీరికి తరచుగా రక్తం తగ్గి, కామెర్లు, కిళ్ల దగ్గర, ఛాతి దగ్గర నడుము వద్ద తీవ్రమైన నొప్పులు ఉండుట, చేతులు, కాళ్ల వాపులు, వయసు లో పెరుగుదల జాప్యం, ధ్రుష్టి సమస్యలు ఉంటాయి.మన జిల్లా లో మరియు మన మండలం సికిల్ సెల్ స్క్రీనింగ్ 40 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారికి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత కుమారి, సూపెర్వైసోర్స్ సుదర్శన్, వెంకటేశ్వర్లు, బాలాజీ, ల్యాబ్ అనిత, ఎఎన్ఎమ్ లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు బిల్లు (జీరో బిల్లు) రానివారు ప్రజా పాలన సేవా కేంద్రం కౌంటర్ ని సద్వినియోగం చేసుకోగలరు

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లు (జీరో బిల్లు) పథకం వికారాబాద్ మున్సిపల్ లో కొందరికి వర్తించడం లేదని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రం కౌంటర్ ను ప్రారంభించడం జరిగింది. ఉచిత కరెంట్ బిల్లులు ఎందుకు రావడం లేదు, అందులో ఏమైనా మిస్టేక్స్ ఉన్నాయా? అనే పూర్తి వివరాలు కౌంటర్లో దరఖాస్తు చేసుకుంటే మీ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని, కావున వికారాబాద్ మున్సిపల్, పట్టణ ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం.



అక్షర విజేత తల్లాడ: 17వ విడత కిసాన్ సమాన్ నిధి యోజన విడుదల కార్యక్రమం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ నందు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లానాగులు బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ దేశంలోనే ప్రప్రథమంగా స్వాతంత్రానంతరం రైతులకు దేశవ్యాప్తంగా రైతు సహాయం కోసం కిసాన్ సామాన్ నిధిని గత ఆరున్నర సంవత్సరాల నుండి రైతుల ఖాతాలో ప్రతి సంవత్సరమునకు 6 వేల రూపాయలు సహాయం అందిస్తున్నటువంటి తరుణంలో నిన్న వారణాసిలో 17 విడత కిసాన్ సమ్మాన్ నిధిని రైతుల ఖాతాలోజమ చేశారని రైతుల లందరూ ప్రధాని నరేంద్ర మోడీని అభినందిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యవసాయక దేశాన్ని పంటల ఉత్పత్తిలోనే ప్రథమంగా ఉండేటట్లు చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కృషి ఎనలేనిది అని తెలిపారు రైతాంగానికి ఎరువులు సబ్సిడీని సబ్సిడీని కొనసాగిస్తూ సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయుటకు రైతులకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారని ఎఫ్ పి ఓ చేయించి నేరుగా రైతులకు అమ్ముకునే మార్కెట్ సౌకర్యం కల్పించారని దాని వలన దేశములో రైతులందరూ ఎంతో లబ్ధి పొందుతున్నారని ఎఫ్ బి ఓ ల ద్వారా రైతాంగం కి కొన్ని వేల కోట్ల రూపాయలు రుణాలు తక్కువ వడ్డీతో ఇస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, మండల ఉపాధ్యక్షురాలు నన్నపనేని శారద,మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు,ఓబీసీ మోర్చా నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు,యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్,కార్యదర్శి రాయల రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు చల్లా నరేష్,పెరిక కిరణ్,చల్లా కృష్ణ,వేముల వెంకటరామయ్య, శీలం మహేష్ రెడ్డి పలువు రైతులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయిపై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలి.

### సిపిఐ ఎంఎల్ డిమాండు



అక్షర విజేత తల్లాడ: 14 సంవత్సరాల నాడు ఆమె మీద బనాయించిన తప్పుడు కేసును తిరగ ఎటువంటి విచారణ లేకుండా ఆమెను పౌర సమాజం నుండి నిర్బంధంలోకి నెట్టి వేయడానికి పాలకుల కుట్ర పనుతున్నారని వారు విమర్శించారు. అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు ఉన్న రచయిత్రి అరుంధతి రాయి భయభ్రాంతులకు నిర్బంధాలకు గురిచేసి మానసికంగా వేధించి ఇబ్బందులకు గురి చేస్తే పౌర సమాజం ఉద్యమాలతో ఆమెను రక్షించుకుంటుందన్నారు. ఢిల్లీలో రాజకీయ ఖైదీల పక్షాన పని చేసే కమిటీ 2010లో ఏర్పాటుచేసిన ఒక సెమినార్లో ప్రసంగించటమే నేరంగా భావించి ఢిల్లీ మెట్రోపాలిటన్ జడ్జి ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కుట్రపూరితమైనదని వారు విమర్శించారు. ప్రజా ఉద్యమకారులపై నా పౌర హక్కుల సంఘాల నాయకుల పైన మైనార్టీలు దళితులపై ఆదివాసులపై కుట్రపూరితంగా మోడీ ప్రభుత్వం ఉపా కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పాసి స్టూ ధోరణలు ప్రమాదంగా మారినవి అనటానికి ఇదొక ఉదాహరణ అని వారన్నారు. అరుంధతి రాయి ఒక బలమైన అసమతి గొంతుక ప్రజాపక్షపాతి పీడిత వర్గాల పక్షాన ధైర్యంగా మాట్లాడుతుందన్నారు తక్షణమే అరుంధతి రాయి. కాశ్మీర్ మాజీ ప్రొఫెసర్ షేక్ షా కత్ పై ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తదితర అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బెస్ట్ అవైలేబుల్ స్కీంలో దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ మల్లేశం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి వికారాబాద్ జిల్లాలో చదువుకొనుచున్న యస్.సి. విద్యార్థినీ,విద్యార్థుల కొరకు 2024-25 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలేబుల్ స్కీం క్రింద ఇంగ్లీష్ మీడియం 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థినీ,విద్యార్థుల నుండి రెండవ దఫా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి యన్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5వ తరగతి లో (రెసిడెన్షియల్) (91) సీట్లకు గానూ మొదటి విడతలో (23) సీట్లు భర్తీ అయిన తర్వాత మిగిలియున్న (68) సీట్లకు ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు అర్హులైన యస్.సి. విద్యార్థినీ,విద్యార్థులు జూన్ 26 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృధి అధికారి కార్యాలయము, రూమ్ నెంబర్. (ఎఫ్-10), ఒకటవ అంతస్తు, న్యూ కలెక్టర్ కాంప్లెక్స్, కార్యాలయము నందు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటన తెలిపారు.

## ఐజేయు మహాసభలకు హాజరైన తల్లాడ జర్నలిస్టులు.



అక్షర విజేత తల్లాడ: టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర మహాసభకు తల్లాడ నుంచి పలువురు జర్నలిస్టులు హాజరయ్యారు. ఖమ్మం ఉష కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ఈ మహాసభలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ పాల్గొని జర్నలిస్టుల గురించి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి మాట్లాడారు. రానున్న కాలంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల గురించి ఒక పాలసీ విధానాన్ని ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల ఏర్పాటు చేసుకున్న మహాసభలను మంత్రి అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమం లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల పై అకాడమీ చైర్మన్ జర్నలిస్టుల యొక్క విధివిధానాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ సీనియర్ జర్నలిస్టులు ఎండి బహదూర్, టి కే ప్రసన్న, దాసరి శీను, సురేందర్ రెడ్డి, నాగబత్తిని సీతారాములు, వేము విజయ్, బాబురావు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్





అక్షర విజేత దేవరకొండ రూరల్ :-

దేవరకొండ నియోజకవర్గం చింతపల్లిమండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తన నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డు దగ్గర 33 మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.100116/- ల చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద ఇంటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు.గతంలో రైతుబందు పేరిట రైతుల ఖాతాలో ప్రతి ఎకరానికి 5000 రూపాయలు జమ చేసేవారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఎకరానికి 7500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 15000రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయబోతున్నామని ఆరు గ్యారెంటీ పథకాన్ని దరఖాస్తు చేసుకోనివారు ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపీపీ యాది గౌడ్,మాజి జడ్పీటిసిహరి నాయక్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,ఎరుకల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,మాజి సర్పంచ్ జితేందర్ రెడ్డి, గుణమోని కొండల్, ఎంపీటీసీ కంబాల పల్లి యాదయ్య,చెట్టుపల్లి రాములు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణంలో బుధవారం ఏ ఐ సి సి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ  జన్మదిన వేడుకలు చొప్పదండి పట్టణం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజా భూమారెడ్డి మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ముద్దమ్  తిరుపతి గౌడ్ కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప బి సి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్ మండల్ ఉపాధ్యక్షులు సంబోజి సునీల్ కనుమల రాజశేఖర్  కాంగ్రెస్ నాయకులు మునిగాల చందు గౌడ్ భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ గౌడ్ పట్టణ కిసాన్ సెల్ బొడిగ తిరుపతి గౌడ్ కోసుకులో కొమురయ్య నిజానపురం చందు కొత్తూరు మహేష్ నెట్టు వేణు, నూనె శేఖర్ దుస కైలాసం ఆకుల సురేష్ సత్తూ  శ్రీనివాస్  జహంగీర్ తదితరులు పాల్గొన్నారుజిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్ మండల్ ఉపాధ్యక్షులు సంబోజి సునీల్ కనుమల రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు మునిగాల చందు గౌడ్  భూపాలపట్నం మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ గౌడ్ పట్టణ కిసాన్ సెల్ బొడిగ తిరుపతి గౌడ్ కోసుకులో కొమురయ్య  నిజానపురం చందు కొత్తూరు మహేష్ నెట్టు వేణు, నూనె శేఖర్ దుస కైలాసం ఆకుల సురేష్ సత్తూ  శ్రీనివాస్  జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కి  కడ కింద మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని  సమావేశ మందిరంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి  మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి నారాయణపేట్,  వికారాబాద్ జిల్లాల అధికారులతో  జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు.  మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు పూనుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.  రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతంకు సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం  భూసేకరణ చేపట్టాలని,  భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో నిర్మించే అతిథి గృహమునకు సంబంధించి నమూనాను రూపొందించి టెండర్లకు పిలవాలని ఆయన తెలిపారు.  ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గృహ జ్యోతి పథకం కింద దారిద్రరేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించే దిశగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.  నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనుల నిమిత్తం అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత  అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా  అదేవిధంగా  వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి  వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని తాండూర్ ఆర్డీవో కు సూచించారు. సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,  కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో  సీజనల్ వ్యాధులపైఅవగాహన సదస్సు



అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం లో బొల్లారం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి డాక్టర్ మహేందర్ ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీ ఓ శ్రీకాంత్ హెల్త్ సూపర్డెంట్ సూర్య ప్రకాష్ పాల్గోన్నారు వాజేడు డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల చాలా శుభ్రంగా ఉండాలని మరియు దోమతెరలు వాడాలని అందరు మరుగుదొడ్లు వినియోగించుకోవాలని ఆశా వర్కర్లు ఎప్పుడు ఎల్లవేళలా మీ వెనకనే ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లు మానుకోవాలని మద్యం తీసుకోకూడదని తెలియజేసినారు అందరికీ మరుగుదొడ్లు వచ్చే విధంగా చేస్తానని తెలియజేసినారు మరియు ఎమ్మార్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రేషన్ బియ్యం తినటం పౌష్టి ఆహారం కావున అందరూ పౌష్టికాహారాన్ని తినాలి అని తెలియజేసినారు ఇక్కడ ఎక్కువ కంటి చూపుతో బాధపడుతున్నారు కాబట్టి వెంటనే కంటి పరీక్షలు చేయించమని డాక్టర్ గారికి సూచించారు అదేవిధంగా ఎంపీఓ శ్రీకాంత్ మాట్లాడుతూ మన గ్రామంలో అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి ఆరు బయట మలవిసర్జన చేయకూడదు అని తెలియజేసినాడు హెల్త్ సూపర్డెంట్ సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ మన గ్రామంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రాకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు గ్రామస్తులు 70 మంది హాజరైనారు మరియు వాజేడు మండలం కోఆర్డినేటర్ జి కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి హనుమంతు యనిమేటర్స్ భాస్కర్ రమాదేవి స్వరూప ఉషారాణి పాల్గొన్నారు

# చిర్రకుంట గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన ని ఘనంగా నిర్వహించినారు



అక్షర విజేత మందమర్రి

ఈరోజు చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు. గడ్డం. వంశీకృష్ణ .అదేశాలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ ఆధ్వర్యంలో  రాహుల్ గాంధీ .జన్మదిన వేడుకలు చిర్రగుంట గ్రామంలో  ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ  చేపట్టిన భారత్ జ్యుడయాత్ర మరియు భారత్ న్యాయ యాత్ర సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను  అమలు గ్రామంలోని పాఠశాలలో కేక్ కట్ చేయించి పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్రగుంట మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య కామెర బాలయ్య దుర్గం సుధాకర్ దుర్గ మోహన్ కెమెరా శ్రీకాంత్ జుమ్మడి ప్రదీప్ దుర్గం మనోజ్ దుర్గం మధు రామ టెంకి తదితరులు పాల్గొనడం జరిగింది.

# దూబకుంట మెట్రాములు నాగమణి దంపతులకు ముత్యాల తలంబ్రాలనుఅందజేసిన సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :

ప్రముఖ వ్యాపార వేత్త, కిరాణ వర్తక సంఘం సెక్రెటరీ దూబకుంట మెట్రాములు నాగమణి దంపతులకు భద్రాచల దేవస్థానం వారి ముత్యాల తలంబ్రాలను, శేష వస్త్రాలను అందజేశారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ముత్యాల తలంబ్రాలు అందుకొని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. కిరాణ వర్తకం సంఘం సెక్రెటరి దూబకుంట మెట్రాములు ఈ సందర్బంగా మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్ళలేకున్నా మాకు ప్రతి సంవత్సరం ముత్యాల తలంబ్రాలు అందిస్తున్న రామకోటి రామరాజు భక్తి అమోఘం అన్నారు. భద్రాచలం దేవస్థానం అపర రామదాసుగా కీర్తించిన రామకోటి రామరాజును శాలువ కప్పి, వస్త్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు దూబకుంట మెట్రాములు నాగమణి దంపతులు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది భక్తులకు తలంబ్రాలు అందజేయాలన్న  లక్ష్యం గొప్పదని కొనియాడారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత ఎంపీపీ పాండు గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :(. మర్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మ్యాకల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్,జుట్టు సుధాకర్,శ్రీనివాస్,కరుణాకర్,లక్ష్మణ్, ఎల్లం రాజు,స్వామి, డేవిడ్ తదితరులు ఉన్నారు.

విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

గురువారం జూన్ 20,2024

## ఎర్రవల్లి లో కొనసాగుతున్న క్రికెట్ పోటీలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఎర్రవల్లి గ్రామ స్పోర్ట్స్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు.ఈ టోర్నమెంటు గత వారం రోజుల నుండి కొనసాగుతోంది.బుధవారం రోజు వరదరాజ్ పూర్,చేబర్తి జట్లు తలపడ్డాయి.ఇందులో వరదరాజ్ పూర్ 10 ఓవర్ల లో 52 పరుగులు చేయగా, చేబర్తి జట్టు 06 ఓవర్ల లో 53 పరుగులు చేసి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎర్రవల్లి స్పోర్ట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ టోర్నమెంట్ లో ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ ద మ్యాచ్ ఉంటుందని,ఈ మ్యాచ్ లో మ్యాన్ అఫ్ ద మ్యాచ్ గ్యార హర్ష వర్దన్ కు 03 వికెట్స్ తీయడంతో,మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కప్ చేబర్తి సీనియర్ క్రికెట్ ప్లేయర్ గ్యార శ్రీశైలం అందజేశారు.ఈకార్యక్రమంలో మర్కుక్ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ కృష్ణ,క్రీడాకారులు రమేష్, కరుణాకర్,శ్రీకాంత్,మహేష్,కార్తీక్,మల్లేష్,వేణుగౌడ్,ప్రవీణ్,బాలరాజు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 2024 - 25 విద్యా సంవత్సరం కి గాను ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఎగ్జామినేషన్ క్యాలెండర్ పోస్టర్ ఆవిష్కరించిన " తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి"



అక్షర విజేత నేలకొండపల్లి

2024 - 25 విద్యా సంవత్సరం కి గాను ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్(%×దీూ%) ఎగ్జామినేషన్ క్యాలెండర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది.
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ వారిని అభివృద్ధి బాటలో నడిపించాలని, ప్రతి సంవత్సరం ఇలాంటి పోటీ పరీక్షలు విద్యాసంస్థల్లో నిర్వహించి, ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులు అందరిని సన్మానిస్తూ వారిని ముందుకు నడిపించడంలో సమాజానికి ఉపయోగకరముగా వారిని తీర్చిదిద్దటంలో ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్ సంస్థ మరియు యాజమాన్యం యొక్క కృషిని అభినందించారు. పిల్లలు ఈ పోటీ ప్రపంచంలో ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనట్లయితే భవిష్యత్తులో వారు ఏదైనా సాధించడానికి మానసికంగా సంసిద్ధులవుతారు అని తెలియపరిచారు.

అదే విధంగా ఇండియన్ బ్రిలియన్స్ ఒలంపియాడ్ సంస్థ డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ 2016 నుంచి ఇప్పటివరకు తమను ప్రోత్సహిస్తున్న ప్రతి స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ 2024-25 విద్యా సంవత్సరంలో కూడా ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ని ఆదరించాలని, విద్యార్థులను ఈ యొక్క పోటీ పరీక్షల్లో పాల్గొని వారి యొక్క సత్తా చాటే విధంగా వారిని ప్రోత్సహించాలని తెలియపరిచారు.2016 సంవత్సరం నుండి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ పరీక్షల్లో నిర్వహిస్తూ ప్రతిభ ఉన్న విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు బహుమతులతో సత్కరించడం జరుగుతుంది . గతంలో తెలుగు ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 5వేల స్కూళ్లలో ఈ పోటీలు నిర్వహింపగా అందులో 600 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో బహుమతులను గెలుచుకున్నారు. ఈ విద్యా సంవత్సరం (2024-25) కి గాను ఒలంపియాడ్ లో పోటీ పరీక్షలు జులై నెల నుండి ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. ఈ పోటీ పరీక్షలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పెయింటింగ్ (%జూూ%),మాథ్స్ (%ూమీూ%) ,సైన్స్(%ూూూ%), ఇంగ్లీష్(%ూజుూ%) ,సైబర్ (%ూజూ%), జనరల్ నాలెడ్జ్ (%చీ+ఖూ%), మరియు ఆస్ట్రానమీ(%ూూూ%) నిర్వహించడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు మరియు స్కూల్ యాజమాన్యం గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఫౌండర్ అండ్ సౌత్ ఇండియా డైరెక్టర్ అంతోటి రామకృష్ణ, స్టేట్ ఇంచార్జ్ కే . కావ్య , డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ మరియు దివ్య , సతీష్ పలువురు పాల్గొన్నారు.

## నులి పురుగులను నిర్మూలిద్దాం. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం. జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి.





అక్షర విజేత సిద్దిపేట

జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పిల్లలు(1 ఇయర్-19 ఇయర్)ఒక సంవత్సరం వయసు పిల్లల నుండి 19 సంవత్సరాల వయసు కలిగిన 2,38,559 పిల్లలకు ఈనెల జూన్ 20 తేదీన అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలోని, ప్రభుత్వ/ ప్రైవేటు పాఠశాలలో, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు పిల్లలకు స్వయంగా సిబ్బందిచే వేయడం జరుగుతుందని ఈ మాత్రల ద్వారా ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని, జూన్ 20వ తేదీ నాడు తీసుకొని పిల్లలకు, హాజరు కానీ పిల్లలకు, మోప్ ఆప్ డే జూన్ 27 తేదీన ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకొని పిల్లల ఆరోగ్యాలను కాపాడుకోవాలని, ఈ కార్యక్రమం విజయవంతంలో విద్యాశాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల తోపాటు అన్ని శాఖల సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజలు మాత్రలు 100% పిల్లలందరికీ పంపిణీ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.అదనపు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల, ప్రతి అంగన్వాడి సెంటర్, ప్రతి కాలేజీలో ఒకరు విధిగా ఆల్బెండజోల్ మాత్రలను అందించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని, గ్రామస్థాయిలో, పట్టణ స్థాయిలో టామ్ టామ్ చేయడం ద్వారా ప్రజలందరికీ నులిపురుగుల నిర్మూలన దినం పైన విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అన్ని రకాలుగా వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని, క్షేత్రస్థాయిలోని సిబ్బందికి ట్రైనింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.నులిపురుగులలో ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు మూడు రకాల క్రిములు ఉంటాయని, ఇవి పిల్లలు ఆరు బయట వట్టికాళ్లాతో ఆడుకున్నప్పుడు, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించినప్పుడు, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయుట వలన, అపరిశుభ్ర పరిసరాల వలన ఇవి సంక్రమిస్తాయని పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత,చురుకుదనం.పోషకాహార లోపం, ఆకలి లేకపోవుట,బలహీనత మరియు ఆందోళన ,కడుపునొప్పి వికారము మరియు విరేచనాలు లాంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. దీనివలన పిల్లలు ఏకాగ్రత కోల్పోతారని, పని సామర్థ్యం తగ్గిపోతుందని, హాజరు శాతం తగ్గిపోవడం ,పిల్లల్లో కడుపునొప్పి ఇలాంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు,నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎప్పటికప్పుడు గోర్లను కత్తిరించుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని త్రాగాలని, ఆహారంపై మూతలు ఉంచాలని, పండ్లను మరియు కాయగూరలను శుభ్రమైన నీటితో కడగాలని, ఆరు బయట ఆడుకునేప్పుడు కాళ్లకు పాదరక్షలు ధరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలని భోజనం చేసే ముందు మరియు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన కొరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు అందరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని,

## మెగా జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి.



అక్షర విజేత సిద్దిపేట

ఈనెల 24 తారీకు నాడు హుస్నాబాద్ పట్టణంలో యువజన సర్వీసుల శాఖ ద్వారా నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరి ంచిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 60 కి పైగా వివిధ కంపెనీలు 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హుస్నాబాద్ పట్టణంలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు, కనీస విద్యార్హత ఏడవ తరగతి అని అన్ని రకాల విద్యార్హతలు కలిగిన వారు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలను పొందాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పాలేరుకు మూడేళ్లలోపే...!

### ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### త్వరలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు, పెన్షన్



అక్షర విజేత నేలకొండపల్లి

కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికూసుమంచి : పాలేరు నియోజకవర్గంలోని ఇళ్లులేని పేదలందరికీ మూడేళ్లలోపే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలం జీళ్లచెర్వు, కేశవాపురం, ధర్మతండా, పోచారం, కిష్టాపురం, పాలేరు, ఎర్రగడ్డ తండా, నర్సింహులగూడెం, సంధ్యా తండా, లాల్ సింగ్ తండా, గెగోళ్ళపల్లి, చౌటపల్లి, బోడియా తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు ప్రజలు తనను భారీ మెజారిటీతో గెలిపించారని వారి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అతి కొద్దిరోజుల్లోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామని తెలిపారు. వచ్చేనెల నుంచి రైతు రుణమాఫీని అమలు జరుగుతుందని పేర్కొన్నారు. పేదోళ్ల ప్రభుత్వంలో పేదవారి కోరికలు అన్ని తీరుతాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి లను మొదటి ఏడాదిలోనే పూర్తి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ప్రతీ ఒక్కరి సమస్యను తీరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో పొంగులేటితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూసుమంచి మండలంలోని పలువురు కల్యాణలక్ష్మి లబ్దిదారులకు పాలేరు గ్రామంలో చెక్కులను అందించారు.

## కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపైఅవగాహన సదస్సు





అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం లో బొల్లారం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి డాక్టర్ మహేందర్ ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీ ఓ శ్రీకాంత్ హెల్త్ సూపర్డెంట్ సూర్య ప్రకాష్ పాల్గోన్నారు వాజేడు డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల చాలా శుభ్రంగా ఉండాలని మరియు దోమతెరలు వాడాలని అందరు మరుగుదొడ్లు వినియోగించుకోవాలని ఆశా వర్కర్లు ఎప్పుడు ఎల్లవేళలా మీ వెనకనే ఉంటారని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎంపీడీవో విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లు మానుకోవాలని మద్యం తీసుకోకూడదని తెలియజేసినారు అందరికీ మరుగుదొడ్లు వచ్చే విధంగా చేస్తానని తెలియజేసినారు మరియు ఎమ్మార్వో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రేషన్ బియ్యం తినటం పౌష్టి ఆహారం కావున అందరూ పౌష్టికాహారాన్ని తినాలి అని తెలియజేసినారు ఇక్కడ ఎక్కువ కంటి చూపుతో బాధపడుతున్నారు కాబట్టి వెంటనే కంటి పరీక్షలు చేయించమని డాక్టర్ గారికి సూచించారు అదేవిధంగా ఎంపీఓ శ్రీకాంత్ మాట్లాడుతూ మన గ్రామంలో అందరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలి ఆరు బయట మలవిసర్జన చేయకూడదు అని తెలియజేసినాడు హెల్త్ సూపర్డెంట్ సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ మన గ్రామంలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ రాకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు



SUBSCRIBE
ENABLE
NOTIFICATION


## గుగులోత్ చంటి నాయక్ కు డాక్టరేట్ ప్రధానం



అక్షర విజేత మరిపెడ:–
మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం నీలికుర్తి గ్రామపంచాయతీ శివారులోని భజన తండా గుగులోత్ హార్జ్య నాయక్ కాంతమ్మ లా కుమారుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం నుండి డాక్టరేట్ ను సాధించారు.చదువుతోపాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం ఓయూ ప్రెసిడెంట్ గా,గిరిజన కెరటం మాసపత్రికకు తన వంతు సేవలు అందించాడు.ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి (ఐ సి ఎస్ ఎస్ ఆర్ డైరెక్టర్ )పర్యవేక్షణలో ఇంపాక్ట్ అఫ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ జీఎస్టీ ఆన్ ఇండియన్ ఎకానమీ ఇన్ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్ పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ లభించింది.టీజీ సెట్ అండ్ యూజీసీ నెట్ జె అర్ ఎఫ్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ అర్థశాస్త్రం డాక్టరేట్ సాధించారు.

## ఉచిత కుట్టు మిషిన్ల పంపిణీ





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనమండలంలోని రాళ్ళపెట్ గ్రామంలో బుధవారంఎన్ఏసీ ఆధ్వర్యంలో 26 మందికి ఉచిత కుట్టు మిషన్లను పంపణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ పాల్గొనిలబ్ధిదారులకు పంపిణీ చేశారు కార్యక్రమంలోఎంపీపీ సౌందర్య ఆనంద్ జడ్పీటీసీ సంతోష్, ఫ్యాక్స్ చెర్మాన్ సంజీవ్ కుమార్, వైస్ రంగు మహేష్, వైస్ఎంపీపీ సత్యనారాయణ మాజీ సర్పంచ్ లలితపాల్గొన్నారుజి

## తిర్యాని మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలి



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలాన్ని రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దీత్రే అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీతి అయోగ్ కార్యక్రమంలో రాష్ట్రంలో 8మండలాలు ఎన్నిక కాగా అందులో తిర్యాని ఉన్నట్లు పేర్కొన్నారు నీతి అయోగ్లో ఉన్న 39అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు అధికారులను సమన్వయం చేస్తూ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి
# జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు ఈనెల 12న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా వాంకిడి మండలం సవాతి గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై బుధవారం జిల్లాకేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయం లోగల కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమ య్యారు. విద్య, భవనాలు, రోడ్లు, భూములు ఇండ్ల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు తెలిపారు రానున్నది వర్షాకాలం కావడంతో గిరిజన గ్రామాల్లో అత్యవసరమైన చోట రహదారుల నిర్మాణం, మరమ్మతుల పనులు సత్వరమే చేపట్టాలన్నారు విద్య, వైద్యంకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వమండలాధికారి లోకేశ్వరరావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ విద్యాశాఖ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా పంచాయితీ అధికారి భిక్షపతి, తదితర సిబ్బంది పాల్గొన్నారు

## గుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులు



అక్షర విజేత మరిపెడ:–
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులు అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు.
ఈ దాడులలో 12 కేసులు నమోదు చేయడం జరిగింది.అలాగే 57200/– రూపాయల విలువ చేసే 143 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 1930 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు సిబ్బంది కలిపి 70 మంది పోలీసులు పాల్గొన్నారు.
మహబూబాబాద్ జిల్లా లో గుడుంబా స్తావరాలకు చోటు లేదన్నారు.
ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
మహమ్మారిలాంటి గుడుంబాకు అలవాటు పడి ఎంతోమంది కుటుంబాలను చిన్నబిన్నం చేసుకొని చివరకి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు.
అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఇక పై గుడుంబా రహిత జిల్లా గా మానుకోట ఉండబోతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రకటన లో తెలిపారు.

## విద్యార్థులకు పలకలు వితరణ చేసిన.. మేకల రమేష్



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి విద్యార్థిని విద్యార్థులకు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల రమేష్ పలకలు, బలపాలు,పెన్సిల్లు వితరణగా ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి సమక్షంలో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తమ వంతు సహాయం అందించడం జరిగింది అన్నారు. తమకు తోచిన దాంట్లో ఈ విధంగా విద్యార్థులు చదువుల నిమిత్తం తోడ్పాటునందించటం సంతోషాన్ని కలిగించిందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరయ్య చౌదరి ఉపాధ్యాయులు రామారావు గ్రామ పెద్దలు మన్నె మోహన్ రావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### వీధి దీపాలు లేక రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందులు

### పట్టించుకోని ఆసిఫాబాద్ మున్సిపల్ అధికారులు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–
రెండవ రోజు ఆసిఫాబాద్ జనకాపూర్ వార్డులో సమస్యలు చెప్పండి పోరాటం చేస్తాం బస్తి బస్తికి డివైఎఫ్ఐ కార్యక్రమం చేపట్టడం జరిగింది జనకాపూర్ పోచమ్మ బస్తి గాంధీ కాలనీ సర్వేలు చేస్తూ బృందం తిరిగింది అయితే ప్రజలు నీటి సమస్య మరియు విద్యుత్, రోడ్డు సమస్య లతో ఇబ్బందులు పడతా ఉన్నారు ఈ కాలనీలో బోర్వెల్ మరమ్మత్తులో ఉంది మిషన్ భగీరథ పైపు లీకేజీఐ నెల రోజులు గడుస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు అని కాలనీవాసులు బృందానికి చెప్పడం జరిగింది, ఇడిగినల పెద్దబాబు ఇంటి వద్ద నుంచి మిషన్ భగీరథ పైపు నాలుగు వార్డుకు వెళ్తుంది అక్కడ నెలకు పైనే మిషన్ భగీరథ పైపు లీకేజ్ అయినప్పటికీ ఆ వ్యక్తి మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని దానితో తానే ఒకరిని కూలికి పిలుసుకొని లీకేజ్ అవుతున్న మిషన్ భగీరథ పైపు వద్ద గుంతతోడి బాగు చేసుకుంన్నాడు ఇదేమని అడిగితే అధికారులు పట్టించుకోవడంలేదని డివైఎఫ్ఐ బృందంతో వాపోయాడు మున్సిపల్ అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారనేది దీని పట్టి చూస్తే అర్థమవుతుంది కావున మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి జనకాపూర్ పోచమ్మ బస్తి కాలనీ లో నీటి సమస్యని పరిష్కరించాలని అదేవిధంగా వీధి దీపాలు లేక రాత్రివేళలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఆ సమస్యను కూడా వెంటనే కమిషనర్ స్పందించి పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బృందంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు గెడం టికనంద్ గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లాఉప అధ్యక్షురాలు చపిడి శ్రావణి మరియు యువకులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల కేంద్రం అంబేద్కర్ కూడలి సమీపంలో వున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి భావితరాల ప్రధాని యువనేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు అలుపెరగని పాదయాత్ర చేసిన యువ కిశోర్ మని కొనియాడారు. దేశం కోసం ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి,బండారు నరసింహారావు,మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు,దేవరకొండరాజీవ్ గాంధీ,గుడేటిబాబురావు,బండ్ల ఆత్మప్రసాద్,యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోసు,వెంకటనారాయణ, మొగిలి అప్పారావు,నంద్రు జనార్ధన్ ,సురూంశెట్టి రాజేష్, జంగా ప్రసాద్ రెడ్డి,వెన్నపూస కృష్ణారెడ్డి,కర్నాటి సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సగ్గుర్తి వెంకటనారాయణ,నాగిరెడ్డి శ్రీను,దేవరకొండ ఏడుకొండలు, బొబ్బిలిపాటి బాబురావు, కంచర్ల వెంకట నరసయ్య, నాగబాబు,వెంకటరెడ్డి,రాంరెడ్డి, అనిల్ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం జూన్ 20,2024

# నులిపురుగులు నిర్మూలద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండలం బనిగళ్ళ పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈనెల 20వ తేదీ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం వైద్యులు బనిగండ్లపాడులో ర్యాలీ నిర్వహించారు. నులిపురుగులు ఏర్పడుట వలన రక్తహీనతకు గురవుతారని దాని నిర్మూలనలో భాగంగా 1 నుంచి 19 సంవత్సరాల వయసుగల బాల బాలికలకు అంగన్వాడి, పాఠశాలలు,కళాశాలలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ప్రత్యేకంగా తల్లిదండ్రులు పిల్లల చేత మింగించే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. అందరూ వీటిని వినియోగించుకొని ఆరోగ్యవంతమైన పిల్లల కోసం మాత్రలు వేయించి పిల్లలను రక్తహీనత నుండి కాపాడాలని వారు సూచించారు కార్యక్రమంలో డాక్టర్ శశి పూర్ణ, డాక్టర్ వెంకట్ లాల్, రబీ ప్రేమ్ కుమార్, కాంతమ్మ,రాణి,హెల్త్ అసిస్టెంట్ సాయి రెడ్డి,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## కొమురవెల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, కొమురవెల్లి:
జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం కొమురవెల్లి మండల కేంద్ర పరిధిలో మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపి కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. దీని తదనంతరం మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం నుండి వచ్చి ప్రజల మనోగతం తెలుసుకోవడం కోసం దేశంలో అత్యున్నత పదమైన ప్రధానమంత్రి పదవిని కూడా త్యాగం చేసి ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవడం కోసం దేశవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల మనసులో పాగవేసి ప్రధానమంత్రి పదవికి అర్హత సాధించిన అనునిత్యం ప్రజల కోసం తపించే కాబోయే బావి భారత ప్రధాని శ్రాహుల్ గాంధీ అని మాట్లాడాం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, అన్ని గ్రామల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయడం జరిగింది.

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ



అక్షర విజేత వాజే డు
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల ప్రమాదవశాస్తూ దర్ర సునీత అనే మహిళ తన కాలు వైద్యులు తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంకటాపురం సిఐ బండారు కుమార్ గారు దర్ర సునిత కు ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. తన కోసం సేకరించిన డబ్బులను సేవా కార్యక్రమాలకు వాడవలసిందిగా కోరి వీల్చల్ పూర్తి మొత్తాన్ని చేయూత ఫౌండేషన్ కు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చేయడం సాయి ప్రకాష్ చిడం సాయి తేజ వెంకటాపురం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ పి హెచ్ ఎన్ యాక లక్ష్మి విఆర్కే పురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.సిఐ బండారి కుమార్ గారికి గ్రామస్తులతో పాటు దర్ర సునీత చేయూత ఫౌండేషన్ తరపునా ధన్యవాదాలు తెలిపారు

# మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ సుడిగాలి పర్యటన





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి , మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహం ఇకపై కుటుంబానికి భారం కాకూడదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం, షాదీ ముబారక్ పథకం గొప్ప పథకమని ఈ పథకాలను ఇకపైన కొనసాగిస్తామని ఆమె అన్నారు. ఈ పథకం కొన్ని అర్హత ప్రమానలతో పెళ్లి సందర్భంగా వధువుకు నగదు ప్రోత్సకాన్ని అందిస్తుందని తెలిపారు. ఇట్టినగదు ప్రోత్సాహం కు వధువు తల్లి బ్యాంకు ఖాతాకు బదిలీ చేయబడుతుందని తద్వారా వధువు వివాహం ఎటువంటి ఆటంకం లేకుండా సాగుతుందని మంత్రి తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం, షాదీ ముబారక్ పథకం పేద హిందువులకు, ముస్లింల మైనార్టీ వధువులకు ఆఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుందని మంత్రి కొండ సురేఖ తెలిపారు. 18 ఏళ్ల నిండిన అంతకంటే ఎక్కువ వయస్సుఉన్న మహిళలు మాత్రమే కల్యాణ లక్ష్మి పథకం, షాదీ ముబారక్ పథకాలకు అర్హులని ఇది బాల్యవివాహాలను నిర్మించడానికి ,బాలికలలో అక్షరాస్యతను పెంచడానికి సహాయపడుతుందని తెలిపారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ పథకం వల్ల మహిళలు సాధికారత, ఆర్థిక స్వాతంత్రం పొందుతున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు 1,00,0 16 రూపాయలు ఆర్థిక సాయం లబ్ధి పొందుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సువాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, సత్యం గౌడ్, ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబం

**ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు**

**రక్తదానం-ప్రాణదానంతో సమానం**

**రక్తదాన శిబిరంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్**



అక్షరవిజేత, పాపన్నపేట
రక్తదానం ప్రాణదానంతో సమానమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా పాపన్నపేట మండల పరిధిలోని గాంధారిపల్లి ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధారి పల్లి ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరయ్యారు. రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా రాహుల్ గాంధీల కుటుంబం సేవలు మరువలేనివని కొనియాడారు. గాంధీ కుటుంబంలో జన్మించి ఏఐసిసి అగ్రనేతగా, భారత దేశ సైనికుడిలా రాహుల్ గాంధీ దేశంలోని నలుమూలల చుట్టూ వేలాది కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. కార్మికులు, కర్షకులకు జరుగుతున్నటువంటి ఇబ్బందులను గుర్తించి రాహుల్ గాంధీ పోరాటానికి దిగారన్నారు. దేశానికి త్వరలో కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు.మెదక్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, పిసిసి నాయకులు చౌదరి సుప్రభాత రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్ సేనా రెడ్డి,యాదగిరి, జీవన్ రావు, బొజ్జ పవన్, గూడూరు కృష్ణ,మేడి మధుసూదన్ రావు, ఎం గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ హోదాతో కలెక్టర్, ఉన్నత అధికారులతో సమీక్షా నిర్వహించారు

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఏ హోదాతో కలెక్టర్, ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. బుధవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుతం సలహాదారు షబ్బీర్ అలీ ఏ హోదాలో కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్, ఉన్నత అధికారులతో సమీక్షా నిర్వహించరని, దీనిని బిజేపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థివా, జిల్లా మంత్రి అనుకుంటున్నావా అధికారం ఉందనే అహంకారామా అని ఆయన మండిపడ్డారు. సొంత జిల్లా కామారెడ్డిలో చెల్లని రూపాయి, ఇక్కడ చెల్లుతుందని టికెట్ ఇస్తే నా నియోజకవర్గ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టింది సరిపోలేదా, మల్లి ఇక్కడికి ఏ మొఖం పెట్టుకొని వస్తున్నావ్ షబ్బీర్ అలీ అని ఆయన ఏద్దేవా చేసారు. షబ్బీర్ అలీకి అర్బన్ ప్రజల పైన నిజమైన ప్రేమ ఉంటే అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని, పేదోనికి ఉండటానికి ఇల్లు కూడా లేదు, కట్టిన డబుల్ బెడ్ రూమ్స్ వృధాగా పడి ఉన్నాయి, కొత్త రేషన్ కార్డులు లేవని, పెన్షన్ లేవని, రోడ్స్, డ్రైనేజ్ సరిగా లేవని, ఇచ్చిన గ్యారంటీలు ధరఖాస్తులకే పరిమితం అయ్యాయని, దమ్ముంటే వందరోజుల్లో అమలు చేస్తా అన్న ఆరు గ్యారంటీలు అమలుచెయాలన్నారు. కొద్ది రోజుల క్రితమే అర్బన్ సమస్యల పైన సచివాలయంలో సంబంధిత మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని వాటికి ఎటువంటి చర్యలులేవని, కాంగ్రెస్ వాళ్ళు అడ్డగోలు కమీషన్లు వసులు చేయడానికి, భూ కబ్జాలు చేయడానికి, అధికారులను భయబ్రాంతులకు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పని చేస్తున్నారని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే నేనే అని, ఓడిపోయినోనికి గులాం చేస్తా అంటే ఊరుకోనని అన్నారు. జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగనికి అందరికి మీడియా ముఖంగా హెచ్చరించారు. ఇందూర్ నగరం చాలా ప్రశాంతంగా ఉంది. ఓ వర్గానికి కొమ్ముకాస్తు, మరో భైన్సా చేస్తా అంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. నగరంలో రాబోయే రోజుల్లో ఎటువంటి అవంచనియా సంఘటనలు జరిగిన షబ్బీర్ అలీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇప్పటికే అన్ని శాఖలలో కమీషన్ పైరవీలు కాంగ్రెసొల్లు మొదలు పెట్టారని అన్నారు. అధికారులు చట్టభద్ధంగా నడుచుకోపోతే వారిపైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. షబ్బీర్ అలీ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల తరుపు ప్రభుత్వ సలహాదారుడని, ఇక్కడ శాసన, పరిపాలన విషయాలలో జోక్యం చేసుకుంటే ఊరుకోమని, ఎమ్మెల్యేగా ప్రోటోకాల్ వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాలం రాజు, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సాదు సాయి వర్ధన్, సుంకరి నారాయణ, ప్రభాకర్, ముత్యాలు, బిజెపి జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఖైజార్,మండల అధ్యక్షులు, గడ్డం రాజు, రోషన్ లాల్ బోర, పుట్ట వీరేందర్, బిజెపి నాయకులు,బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ,పల్నాటి కార్తీక్, విశ్వ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



అక్షర విజేత వాజే డు
ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వాజేడు వైద్య అధికారి కొమరం మహేంద్ర ఆదేశాల మేరకు గ్రామాలలో గ్రామంలో పిల్లలకు, స్కూల్ పిల్లలకు,అంగన్వాడి పిల్లలకు,ఇంటి వద్ద ఉన్న చిన్నారులకు నేడు గురువారం కార్యక్రమం గురించి సబ్ సెంటర్ పరిధిలోగల గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రగల్లపల్లి,జగన్నాధపురం గ్రామాలలో అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రగలపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి గ్యానస, వైద్య సిబ్బంది,హెల్త్ సూపర్వైజర్స్ వెంకటరమణ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, శ్రీనివాసరావు, ఏఎన్ఎం ఛాయదేవి,రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు మానస, ప్రసన్న,వినోద,అక్కమ్మ,%శీ% రవణ,సరిత, చిలకమ్మా, నాగమణి,నాగలక్ష్మి పాల్గొనడం జరిగింది.నేడు జరిగే కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులకు సమాచారం అందించి స్కూలుకు,అంగన్వాడి కేంద్రానికి తల్లిదండ్రులు తీసుకురావాలని వైద్యాధికారి తెలియపరచడం జరిగింది.

అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూన్ 20,2024
హైదరాబాద్

## ముందస్తు ఫీజులు చెల్లిస్తేనే పై తరగతులకు అనుమతి

**ప్రైవేట్ పాఠశాలల ఇష్టాను రాజ్య దోపిడి**

**ఆత్మ న్యూనతకు గురవుతున్న విద్యార్థులు**

**పేద మధ్య తరగతి కుటుంబాలను వేధిస్తున్న అక్రమ ఫీజుల వసూలు**



అక్షర విజేత మరిపెడ :- నూతన విద్యా సంవత్సరం మొదలైన నేపథ్యంలో పై తరగతి గదులకు వెళ్లి బోధన జరగటం పరిపాటి. అందుకు విరుద్ధంగా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు ఫీజులు చెల్లిస్తేనే పై తరగతులకు అనుమతిస్తున్నారు. దీంతో విద్యార్థులు సమరం గా పై తరగతులకు వెళ్లాల్సిన చిన్నారులు గత తరగతి గదిలోనే కూర్చుని ఆత్మన్యూనతకు గురవుతున్నారు. విద్యా సంవత్సరం మొదలై పది రోజుల్లో నడుస్తున్న నేటికీ గత సంవత్సరపు విద్యార్థులకు పాత తరగతి గదుల్లోనే విద్య బోధన జరుగుతుంది. నేటి వరకు పై తరగతులకు వెళ్లాల్సిన విద్యార్థులకు బోధన నేటికీ ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత విద్యాశాఖ అధికారుల నిర్లిప్తత పేద మధ్య తరగతి కుటుంబాల తల్లిదండ్రులకు తీవ్రమైన ఆర్థిక భారం కలగచేస్తుంది. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ ఆగస్టు పాఠశాలలో ముందస్తు అక్రమ ఫీజుల వసులతోపాటు ప్రైవేటుగా పార్టీ పుస్తకాలు నోట్ పుస్తకాలు విక్రయిస్తూ లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారు.

ప్రైవేటు పాఠశాలల దోపిడీ

తమ విద్యార్థులను ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు పాల్పడుతున్నారు. తమ విద్యార్థులను ఉన్నతమైన నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్ర టీవిభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రైవేట్ పాఠశాలల అక్రమ వసూళ్లపై చర్యలు తీసుకోవాలని పరువురు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏరులై పారుతున్న మురుగు కాలువలు



అక్షరవిజేత,మోమిన్పేట్ : మోమిన్ పేట్ మండల్ ఎంకేపల్లి గ్రామంలో ఏరులై పారుతున్న మురుగు కాలువలు స్పెషల్ ఆఫీసర్లు ఉన్న పట్టించుకోని పంచాయతీ సిబ్బంది పాఠశాల ముందులో గల మోరి నిండి దుర్గంధమైన వాసన వెదజల్లడంతో గ్రామస్తులు మరియు యువకులు యువజన సంఘం నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు దీనిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు వర్షాకాలంలో విష జ్వరాలు తొందరగా రావడానికి ఆస్కారం ఉంటుందని ప్రజలు వాపోతున్నారు దీనిపైన ఎంపీడీవో మరియు స్పెషల్ ఆఫీసర్ వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## జాబ్ మేళా పోస్టల్ ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత:చిగురుమామిడి: బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జూన్ 24న హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చిగురుమామిడి మండల కేంద్రంలో స్థానిక జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు.జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కోసం ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ 24న జరిగే జాబ్ మేళాలో వివిధ కంపెనీలు పాల్గొంటున్నాయని వీటి ద్వారా ఇక్కడ యువతకు 5 వేల ఉద్యోగాలు రానున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వాళ్ల భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కంది తిరుపతిరెడ్డి మండల యువతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు చిట్టి మల్ల రవీందర్, దాసరి ప్రవీణ్ కుమార్, ఐరేడ్డి సత్యనారయణ, ఓరుగంటి భారతీదేవి, శాబొద్దిన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హద్దు దాటుతున్నా...!!!

**నిఘా ఎందుకు చూస్తుంది..??**

**అడవుల్లో ఆశాఖ "షో" చేస్తుంది**

**నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధి సీరియస్**




అక్షర విజేత, జూలూరుపాడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. ప్రకృతి వరప్రసాదమైన ఎత్తైన గుట్టలతో కూడిన అటవీ ప్రాంతాన్ని రక్షించుకునేందుకు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాయి. అంతరించిపోతున్న అడవులను భావితరాలకు పదిలంగా అందించేందుకు అడవుల అభివృద్ధి కోసం నిత్యం ప్రభుత్వాలు తపన పడుతున్నాయి. ప్రత్యేక ప్రణాళికలతో హరిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఇందుకోసం ప్రజాధనం కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు, ఖర్చు చేస్తున్నారు. ఈ బాధ్యతలన్నీ అటవీశాఖతోపాటు, మరికొన్ని శాఖలకు కూడా అప్పగిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలో గత రెండేళ్లుగా అటవీ శాఖ యంత్రాంగం అడవుల్లో బాధ్యతల పేరుతో అంతా "షో" చేస్తుందనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. బాధ్యత కలిగిన కొందరు పర్యవేక్షణ అధికారులు కిందిస్థాయి కొందరు ఉద్యోగులతో కుమ్మక్కయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. పర్యవసానంగా కోట్ల రూపయల కాంపా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపం, అవినీతి జరిగిందనే ఆరోపణలు సైతం ఆ శాఖ మూటగట్టుకుంటుంది. అటవీ ప్రాంత సరిహద్దు కోసం ఏర్పాటు చేసిన రంగురంగుల పిల్లర్లను అక్రమం దాటి వెళుతుంది. కళ్ళ ముందు ఆక్రమణ జరుగుతున్నా నిఘా మాత్రం కళ్ళప్పగించి చూస్తుంది. ఇంతేకాక మరి కొంతమంది వ్యవసాయ సీజను ప్రారంభంలో అటవీ భూమి ఎకరానికి ధర నిర్ణయించి మరీ మామూళ్ళు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో అటవీ భూమి సాగుభూమిగా మారుతుంది. పేదల కోసం అవకాశం ఇచ్చిన బోరుబావుల తవ్వకంలోనూ కొందరు ఒకరిద్దరు మహానుభావులు మామూళ్ల పర్వానికి తెర తీశారనే ప్రచారం ఉంది. అడవులను కంటికి రెప్పలా కాపాడాల్సిన ఆ శాఖలోని కొంతమంది బాధ్యులు అవినీతి, అక్రమానికి అండగా నిలుస్తుండడం గర్హనీయం. అటవీ ప్రాంతంలో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సరిహద్దు పిల్లర్లను ఆక్రమణ దాటిపోతుండటం నిఘాను నవ్వుల పాలు చేస్తుంది. ఆక్రమణలను ఆపకపోగా, కొందరు స్వార్థంతో ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదీకాక అనుమతులు లేకుండా కలప అక్రమ రవాణా జరుగుతున్నా కానీ ఎంత మాత్రం ఆ శాఖ పట్టించుకోకపోగా, కొందరు పట్టుకొని వదిలేస్తున్నారు. ఇక వన్యప్రాణుల వేట జరుగుతున్నా ఇది తమ పని కాదు అన్నట్లు కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. ఓ జంతువును వేటాడిన సమయంలో కేసును మాఫీ చేస్తామంటూ వేటగాళ్ల నుంచి డబ్బులు సైతం వసూలు చేశారనే విమర్శలు చర్చనీయాంశంగా ఉండడం ఆ శాఖకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇటువంటి వ్యవహారాల నేపథ్యంలో ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల మధ్య సమన్వయం కూడా లోపించిందనే విమర్శలు వస్తున్నాయి. ఇటువంటి కొన్ని విషయాలు ఇటీవల నియోజకవర్గస్థాయి ముఖ్య ప్రజా ప్రతినిధి దృష్టికి వెళ్లడంతో పెద్దాయన సీరియస్ అయినట్లు కూడా తెలుస్తుంది. జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలో జరుగుతున్న పర్యవేక్షణాలోపంపై ఇప్పటికైనా ఆ శాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ నిర్వహించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## 14,15 వార్డులలో అస్తవ్యస్తంగా మురికి కాలువలు

**పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు**

**అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాలనీవాసులు**





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని 14,15 వార్డులలో అద్వానంగా మురికి కాలువల పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని నెలలుగా మురుగు కాలువలను శుభ్రపరచడం లేదని కాలనీవాసులు పేర్కొన్నారు. వర్షాకాలం కావడంతో కొద్దిపాటి వర్షం పడేసరికి రోడ్డుపై మురుగు నీరు భారీగా వచ్చి చేరుతుందని వారు తెలియజేశారు.

మురుగునీరు ఒకేచోట నిలవడంతో దోమల బెడద ఎక్కువైందని, అనేక రోగాల భారిన పడుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులలో అధికారులు కనీసం మంచినీటి ట్యాంకులను కూడా ఏర్పాటు చేయలేదని కాలనీవాసులు మండిపడ్డారు.డిఎల్పిఓ నాగరాజ్, ప్రత్యేక అధికారి సురేష్, ఎంపీఓ మహబూబ్,గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ 14,15 వార్డులను బుధవారం సందర్శించారు. దీంతో కాలనీవాసులు చాలా రోజుల నుండి తమ సమస్యలను వెల్లిబుచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పంచాయతీ అధికారులు త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ గఫర్ సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్తామని అధికారులకు హెచ్చరించారు.

## భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు....

లిఅక్షర విజేత,భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతా రామ్ ఆధ్వర్యం లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం మాజీ ఎంపీ మాజీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు మరియు నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ మన భారత దేశం వ్యాప్తంగా భారత్ జూడో యాత్ర కాశ్మీర్ టు కన్యాకుమారి సుమారు నాలుగువేల కిలోమీ టర్లు పాదయాత్ర చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ మరియు భారత్ న్యాయ పోరాటం కోసం 3000 కిలోమీటర్లు భారతదేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ కావడం మనకు గర్వకారణం సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి దీటుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అటు వంటి మహోన్నత వ్యక్తికి ఈ రోజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అనేది చాలా ఆనందాయకం మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మన భారతదేశానికి ప్రధానిగా కావాలని ప్రజలం దరూ కోరుకుంటున్నారు సందర్భంగా ఆయన తెలియ జేశారు అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు మరియు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సోడదాసి సెల్వియా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజకీయా ల్లోకి ప్రజలకు సేవ చేయడం కోసం వచ్చిన వ్యక్తి మన రాహుల్ గాంధీ ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో భీమవరం గవర్నమెంట్ హాస్పిటల్లో సుమారు 150 మంది రోగులకు బ్రెడ్ మరియు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆర్, కాంగ్రెస్ నాయకులు మద్దాల సాయి, పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ్ బాబు, జిల్లా భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం.రవికుమార్, ఎ వి రామరాజు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోడాదాసి సేల్వియా, పి .వి దుర్గారావు, కొల్లి సత్య శ్రీనివాస్ బి. గౌరినాయుడు, ఎండి రమేష్ ఎస్ దేవకుమార్ గంజాల సుబ్రమణ్యం గుండె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం సేవ చేసే వ్యక్తి రాహుల్ గాంధీ - ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ప్రజలకు నిత్యం సేవ చేసే వ్యక్తి ఎంపీ రాహుల్ గాంధీ అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్ లో పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఎల్లప్పుడు ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉంటుందని, మానవత్వం కలిగిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారతదేశం మొత్తం పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్న వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు. గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ, కార్యకర్తలు గాని, పేద పిల్లలకు విద్యకు ఉపయోగపడే విధంగా స్కూల్, డ్రెస్సులు గాని, పుస్తకాలు గాని పంపిణీ చేయాలని రాహుల్ గాంధీ సందేశం పంపారని, కావున ప్రతి ఒక్కరు ఆయన పంపిన సందేశాన్ని పాటించాలని అన్నారు. అదేవిధంగా బిజెపి నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సొంత లాభాల కోసమే పనిచేస్తున్నారని, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి దేశంలో అత్యధికంగా పుంజుకుందని, 400 పైగా సీట్లను గెలిచి ఇష్టానుసారంగా రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన బిజెపి కి 300 కూడా రాకుండా చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని, అనునిత్యం బిజెపి ప్రజలకు చేసిన మోసాలను బయటపెట్టడానికి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గడుగు గంగాధర్, ఆకుల లలిత, కేశవేణు, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, రత్నాకర్, జావేద్ అక్రమ్, డిల్లి భక్తవత్సలం, నయీం ఫర్హాన్, రాంభూపాల్, సంతోష్, రాజ నరేందర్, విపుల్ గౌడ్, రేవతి, చంద్రకల తదితరులు పాల్గొన్నారు.






## బొకేలు శాలువాలతో కాకుండా పెన్నులు పుస్తకాలతో కలవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి బొకేలు శాలువలతో కాకుండా పెన్నుల పుస్తకాలతో కలవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కోరారు. వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... నన్ను మర్యాద పూర్వకంగా కలవడానికి విచ్చేయుచున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర స్టేషనరీతో రావాలని ఆయన కోరారు. అందరూ పేద విద్యార్థులకు సహాయం చేసినట్టు ఉంటుందని వీటిని అనుసరించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



కొండపాక జూన్19అక్షరవిజేత

కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో వెలికట్ట %శ% రోడ్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంభారాలు చేసుకోవడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో యువజన అధ్యక్షులు, పర్శరాములు, ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, సీనియర్ నాయకులు,తాళ్లపల్లి అంజయ్య,మంగలి శ్రీను, సిద్దులు,బ్రాహ్మం, నాగరాజు శ్రీకాంత్ అడ్వాకేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, ఎన్ ఎస్ యు ఐ త్రినేష్, బి.నరేంధర్ రావు,నాల్గం కనకయ్య. షాంభయ్య, మిద్దె సురేష్,మాజీ ఉప్ప సర్పంచ్ రమేష్,డీజే నర్సింలు, కొలుపులగంగాధార్,శ్రీనివాస్ రెడ్డి,చుక్కయాదయ్య,పర్శరాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా అధికారులతో ప్రభుత్వ సలహాదారు భేటీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన ఈ భేటీ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పలు అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రధానంగా జిల్లాలోని ఆయా మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. అమృత్ పథకం కింద చేపట్టాల్సి ఉన్న మంచి నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి కొంత ప్రతిష్టంభన నెలకొని ఉందని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తేగా, ఆయన తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడే ఫోన్ లో సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ను సంప్రదించి, ప్రతిష్టంభన తొలగిపోయేలా చొరవ చూపారు. అమృత్ పథకం పనులకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు మంజూరు చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. దీంతో మున్సిపల్ పట్టణాల్లో తాగునీరు, యూజీడీ వ్యవస్థను మెరుగుపరిచే పనులు త్వరలోనే ప్రారంభం అయ్యేందుకు ఆస్కారం ఏర్పడింది. ఇతర పలు అంశాలపై కూడా చర్చించిన ప్రభుత్వ సలహాదారు, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ భేటీలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు....





అక్షర విజేత,భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతా రామ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రాహుల్ గాంధీకి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

అనంతరం మాజీ ఎంపీ మాజీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు మరియు నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ మన భారత దేశం వ్యాప్తంగా భారత్ జూడో యాత్ర కాశ్మీర్ టు కన్యాకుమారి సుమారు నాలుగువేల కిలో మీటర్లు పాదయాత్ర చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ మరియు భారత్ న్యాయ పోరాటం కోసం 3000 కిలోమీటర్లు భారతదేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ కావడం మనకు గర్వకారణం సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి దీటుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అటు వంటి మహోన్నత వ్యక్తికి ఈ రోజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అనేది చాలా ఆనందాయకం మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మన భారతదేశానికి ప్రధానిగా కావాలని ప్రజలం దరూ కోరుకుంటున్నారు సందర్భంగా ఆయన తెలియ జేశారు అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు మరియు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సోడదాసి సెల్వియా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజకీయా ల్లోకి ప్రజలకు సేవ చేయడం కోసం వచ్చిన వ్యక్తి మన రాహుల్ గాంధీ ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో భీమవరం గవర్నమెంట్ హాస్పిటల్లో సుమారు 150 మంది రోగులకు బ్రెడ్ మరియు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆర్, కాంగ్రెస్ నాయకులు మద్దాల సాయి, పశ్చిమ గోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ్ బాబు,జిల్లా భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం.రవికుమార్, ఎ.వి రామరాజు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోడాదాసి సేల్వియా, పి .వి దుర్గారావు, కొల్లి సత్య శ్రీనివాస్ బి. గౌరినాయుడు, ఎం.డి రమేష్ ఎస్. దేవకుమార్ గంజాల సుబ్రమణ్యం గుండె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాకి ముసుగులో కీచకుడు

**కాలేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక వేధింపుల ఆరోపణ.**

**మహిళ కానిస్టేబుల్ పై అత్యాచారం .**



అక్షర విజేత, మహాదేవపూర్:

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న భవానిసేనపై లైంగిక వేధింపుల గురి చేస్తున్నాడంటూపోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ కానిస్టేబుల్ పై వరుసగా అత్యాచారం చేశాడనిఎవరికైనా ఈ విషయం చెప్తే తుపాకీతో చంపేస్తానని బెదిరించాడని సదరు మహిళ కానిస్టేబుల్ఎస్పీని కలిసి తనగోడును వెల్లబోసుకుంటూ అతనిపై ఫిర్యాదు చేసింది. మహిళ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకుకాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో నిన్న రాత్రి ఇద్దరు డీఎస్పీలు, సీఐల విచారణలో ముగ్గురు మహిళ కానిస్టేబుళ్లను వేధించినట్టు నిర్దారణ చేయడం జరిగింది. పోలీస్ కస్టడీలో సదరు ఎస్సై భవానిసేన్లైంగిక వేధింపులకు పాల్పడినట్టు నిర్ధారించారు. అతనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిఎస్సై సర్వీస్ రివాల్వర్ స్వాధీనం చేసుకున్న డిఎస్పీ గతంలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సమయంలోనూ ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెన్షన్ వేటు వేసిన ఉన్నతాధికారులు. అయిన అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. మహాదేవపూర్ స్టేషన్లో విధులు నిర్వహించిన సమయంలోనూ అనేక బెదిరింపులకు పాల్పడి వసూళ్లకు చేసినట్లు అసభ్యంగా ప్రవర్తిస్తూ ఫిర్యాదుకు వచ్చిన వ్యక్తులపై దురుసుగా మాట్లాడేవాడని అతని వ్యవహార శైలిపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. విషయం తెలుసుకున్నవెంటనే స్పందించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తప్పు చేస్తే సహించేది లేదని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రభుత్వం అతనిపై విచారణ జరిపి అతని సర్వీస్ నుండి తొలగించినట్లు సమాచారం. ప్రజలకు కష్టమొస్తే రక్షించాల్సిన పోలీసులే వక్రబుద్ధితో ఇలాంటి సంఘటనలకు పాల్పడడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చిగురుమామిడి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత:చిగురుమామిడి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవ మరువలేదని కొనియాడారు. రానున్న రోజుల్లో జాతీయ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రభావితం చేయబోతున్నారని పేర్కొన్నారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గికురు రవీందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్, ఐరేడ్డి సత్యనారయణ,జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి భారతీదేవి, నాయకులు శాబొద్దిన్, మహిపాల్ రెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, నరేందర్ సింగ్, కక్కర్ల రవీందర్, గందే రాజయ్య, కానవేణి శివ కుమార్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల రమేష్, శ్రీనివాస యాదవ్, కావటి సంపత్, రాణా ప్రతాప్ సింగ్, వడియాల సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం ప్రారంభం

**-నేరుగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చు**

**-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని మారుతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయమును బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పట్టణ ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి వినత పత్రం ఇవ్వడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ గానీ, ఎల్ఓసి ల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి నుండే వారికి సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. రేషన్ కార్డుల గురించి గానీ, కొత్త పెన్షన్లు గానీ ఇందిరమ్మ ఇల్లు, తమ వాడలో నీటి సమస్య, రోడ్డు సమస్య, సానిటరీ సమస్య ఎలాంటి సమస్య ఉన్న ఇక్కడి నుండి పరిష్కరించుకోవడానికి ఎంతగానో పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలా వరకు పూర్తి చేశామని పార్లమెంట్ ఎన్నికల వలన మరికొన్ని హామీలు అమలు చేయడానికి కొంచెం సమయం పడుతుంది అన్నారు. ఇకపై పూర్తిస్థాయిలో ప్రజా పాలనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యకషుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి రత్నకర్, నగర అధ్యక్షుడు కేశవేణు, మాజీ డిప్యూటి మేయర్ ఎం.ఏ ఫహీమ్, కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అన్నదానం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



అక్షర విజేత.రామయంపేట
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలో లక్ష్మీ నగర్ లోని ఎస్సార్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్.మైనంపల్లి రోహిత్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు ప్రజలకు భోజనాన్ని వడ్డించారు.

## హిందూ సామ్రాజ్యవాదం దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నిర్వహించారు.చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం



అక్షర విజేత.రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం హిందూ సామ్రాజ్యవాద దినోత్సవం ఘనంగా నిర్వహించారు.చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం చేసిన విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్, భారతీయ జనతా పార్టీ నాయకులు చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మం పరిరక్షణ కోసం కృషి చేసిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు యువత శివాజీ మహారాజులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ గౌడ్, నవాత్ రాజేంద్రప్రసాద్, దామోదర్ రావు,దిలీప్, నరేందర్, కార్తీక్, కవిత విశ్వహిందూ పరిషత్ నాయకులు పొట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ముడుపు విప్పి అంజన్న మొక్కు చెల్లించుకున్న బండి సంజయ్

**హెూం శాఖ సహాయ మంత్రి హెూదాలో అంజన దర్శనం**

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా**

అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు వేద పండితులు ఆయనకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో అర్చకుల ప్రత్యేక పూజల మధ్య అంజన్నను దర్శించుకుని,పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం ఎన్నికల ముందు కట్టిన ముడుపు ను విప్పి మొక్కు చెల్లించుకున్నారు.అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కొండగట్టు పుణ్యక్షేత్రం ఎంతో పవిత్రమైందని గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఆలయ అభివృద్ధి జరగలేదని ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కేంద్ర సహాయ మంత్రిగా ఈరోజు బాధ్యతలు స్వీకరించాను అంటే కార్యకర్తల తన వెంట ఎప్పుడూ ఉండడం వల్లే ఈ స్థాయికి ఎదిగానని కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సుద్దాల దేవయ్య,సత్యనారాయణ, ఆలయ ఈవో చంద్రశేఖర్ మరియు జిల్లా మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రజల మనిషి

**- నిరంతరం ప్రజల పక్షాన ఆయన పోరాటం**
**- మంత్రి కొండా సురేఖ**
**- రాహుల్ నాయకత్వంలోనే ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు**
**- నీలం మధు**
**- పటాన్ చెరు లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**
**- పుట్టిన పిల్లలకు రూ.10 వెలు**
**- రాహుల్ జన్మదిన సందర్భంగా నీలం మధు వినూత్న కార్యక్రమం**
**- జూన్ 19న పుట్టిన పిల్లలకు ఫిక్స్డ్ డిపాజిట్**
**- రోగులకి పండ్ల పంపిణీ పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్**

అక్షరవిజేత, మెదక్ ప్రతినిధి: రాహుల్ గాంధీ ప్రజల మనిషని, బీజేపీ అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరువు పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కోల్కూరి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా





కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని నీలం మధు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాహుల్ గాంధీ జన్మదినమైన జూన్ 19న పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం జన్మించిన పిల్లలకు ఒక్కొక్కరికి రూ. పదివేల ను ప్రకటించారు. బుధవారం జన్మించిన ఒక మగ బిడ్డకు మంత్రి సురేఖ చేతుల మీదుగా పదివేల రూపాయల చెక్కును అందజేశారు. రాహుల్ జన్మదిన సందర్భంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం పట్ల నీలం మధును మంత్రి కొండా సురేఖ అభినందించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ భారత దేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. దేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగి భారత్ ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో భారత్ జోడో యాత్ర చేపట్టి ప్రజల అందరిని ఏకం చేసి వారి మనసులను గెలుచుకున్న ఘనత రాహుల్ కి దక్కుతుందన్నారు. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ దేనని అభిప్రాయపడ్డారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన రాహుల్ గాంధీ భవిష్యత్తులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తాము రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఏ లక్ష్యంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, శ్రేణులతో కలిసి కాంగ్రెస్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా సైనికుల వలె కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లూరు మల్లేష్, చంద్రారెడ్డి,సదర్ మల్లేష్, యూసుఫ్,గుండ్ల మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లిలో కోట మైసమ్మ అమ్మవారి బోనాలు

**బోనాలతో మహిళలు,ఆడపడుచులు**

**పాల్గొన్న వెంకటయ్య యాదవ్,భాస్కర్ రావు**

అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం జూపల్లి గ్రామంలో కోటమైసమ్మ అమ్మవారి పండుగ బోనాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రతి ఇంట పండుగ వాతావరణంతో మహిళలు,ఆడపడుచులు బంధువులతో ఘనంగా జరుపుకున్నారు.ఈ బోనాల ఉత్సవాలకు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్,వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రావు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కోట మైసమ్మ అమ్మవారి బోనాలు గ్రామ వీధుల్లో నుండి అంగరంగ వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి, బొడ్రాయి దగ్గర ప్రదక్షిణలు చేసి మహిళలు ఆలయంలో బోనాలు అమ్మవారికి ధూపన



నైవిద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ బోనాల ఉత్సవాలలో ముస్తఫా ముజ్జి బాయ్,బాలేమియా,బాల్ రాజ్, జగపతి,శ్రీనివాస్ గౌడ్,సిరాజ్,రాములు,బాలస్వామి,రామచంద్రి, గెల్వయ్య, గ్రామ పెద్దలు ప్రజలు బంధువులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ఎలాలవాడలో గల మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఏకరూప దుస్తులను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు గంగాధర్, వివో పద్మలు పంపిణీ చేశారు. మొత్తం పాఠశాలలో 42 మంది విద్యార్థిని విద్యార్థులకు ఏకరూపం దుస్తులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుచిత, ఉపాధ్యాయుల బృందం సరోజాదేవి, శైలజ, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గంలో ఎంపి రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలను మోర్తాడ్, బాల్కొండ, కమ్మర్ పల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, మాజీ ఎంపీపీ గిర్మాజీ గంగాధర్, మాజీ సర్పంచ్ పరస దేవన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వై.శ్రీ. ఎలాల శ్రీనివాస్, మోర్తాడ్ గ్రామకమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు బొప్పారం మైపాల్, సుంకెట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, సాయిరాం, తీగల సంతోష్, సుధీర్, తక్కూరి మంజుల కిషన్, మాజీ ఎంపీటీసీ అజారుద్దీన్, కమ్మర్ పెల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంకెట్ రవి, బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కేకులను కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు పంచిపెట్టుకొని తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు, అనంతరం ఆయా ప్రభుత్వ ఆసుపత్రులలో, పాలు పాఠశాలల్లో పండ్లు పంపిణీ చేశారు.

## మృతి చెందిన రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!!

**జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!**



అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోనిమగ్దూంపూర్ గ్రామంలో చెక్కల నర్సమ్మ, అనారోగ్యంతో మరణించడం జరిగింది .ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామంలోకత్తి నాగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు సోము లక్ష్మీనారాయణ , కత్తి గిరిబాబు గజేంద్రుల వెంకటేశం ,ఎండి ,హర్షద్, కత్తి స్వామి, కత్తి హనుమంతు, షేక్ సాబీర్ ,విగ్నేష్ ,నవీన్ నందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.






## సింహాచలం పరిపాలన విభాగంలో విద్యుత్ దుర్వినియోగం



అక్షర విజేత (సింహాచలం) ఒకపక్క ఎండలు మండిపోతున్నాయి, ఈ ఎండాకాలంలో ప్రధానంగా విద్యుత్తు కోతలు అధికంగా ఉంటాయి, ఇటువంటి తరుణంలో విద్యుత్తు ని ఎంతో పొదుపుగా వాడుకునే పరిస్థితులు ఏర్పడతాయి, అయితే కొంతమంది అధికారులు ఎండాకాలంలో విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచిస్తారు, మరికొంత మంది అధికారులు విద్యుత్తు ని ద్వివినియోగం చేస్తారు, అటువంటి కోవకు చెందిన వారే దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన సింహాచలం పరిపాలన విభాగంలో పనిచేస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యుత్తును దుర్వినియోగం చేస్తున్నారు, ఎలా అంటే సిబ్బంది విధులలో లేకపోయినా తమ కార్యాలయంలో పట్టపగలు విద్యుత్తు దీపాలు వెలుగుతున్న, అలాగే పంకాలు (ప్యాన్ లు) తిరుగుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు, కనీసం కార్యాలయంలో ఆయా సీట్లలో సిబ్బంది లేకపోయినా పంకాలు తిరుగుతూ, లైట్లు వెలుగుతూ ఉన్నా సరే ఎవరు పట్టించుకున్న పాపం పోలేదు, ఇలా అయితే ఎలా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇకనైనా ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస రావు ఎప్పటికప్పుడు పరిపాలన విభాగంలో ప్రతి కార్యాలయాన్ని సందర్శించి తెగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత.రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ 54వ జన్మదిన పురస్కరించుకొని మెదక్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈపట్టణ మాజీ అధ్యక్షులు డాకి స్వామి, విప్లవ్, జీడిపల్లి సత్యం, బైరం కుమార్, దోమకొండ వెంకట్, రాజు, గొల్పర్తి సత్యం , సురేష్ నాయక్, బొట్ల బాబు, శ్రీనివాస్ సామల రాజు పోచమాల గణేష మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు దాకి నాగేందర్, పోచముల మహేష్, సంపత్, నరేందర్, సాయికుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇద్దరిని మెదక్ సబ్ జైలు నుండి హైదరాబాద్ చర్లపల్లి జైలుకు తరలింపు.

**జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాదులను తరలింపు.**





అక్షర విజేత.
రామయంపేట మెదక్ జిల్లా కేంద్రం లో గల సబ్ జైలు నుండి శనివారం 15 న సాయంత్రం హిందూ, ముస్లిం రెండు వర్గాలకు గోవధ గురించి జరిగిన గొడవల దృశ్య హిందూ వర్గానికి చెందిన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ,బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ అలాగే భజరంగ్ దళ్ కార్యకర్తలు గో రక్షక్ కు సంబంధించిన కార్యకర్తలను బుధవారం 19న మెదక్ సబ్ జైల్ నుండి చర్లపల్లి జైలుకి తరలించారు.

## ప్రజా హృదయ సామ్రాజ్య చక్రవర్తి రాహుల్ గాంధీ::చిలకలూరిపేట నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ.



అక్షర విజేత చిలకలూరిపేట
కులాల కుమ్ములాటలు మతాల మధ్య విద్వేషాలు ప్రజల ఐక్యతకు చిచ్చు పెట్టే పాలన విధానాలతో విసిగిపోయిన ప్రజలకు అభిమానం పంచడం, ప్రేమ పెంచడమే నిజమైన రాజకీయమని చాటి చెబుతూ స్వతంత్ర భారత దేశ రాజకీయాల్లోనవ శకానికి శ్రీకారం చుడుతున్న ఆదర్శ ప్రజా నాయకుడు ప్రజా హృదయ చక్రవర్తి రాహుల్ గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎం. రాధాకృష్ణ అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు , పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ 54వ జన్మదిన కార్యక్రమం చిలకలూరిపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కేకును నాయకులు కార్యకర్తలు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చలికి వణుకుతూ భిన్న శీతోష్ణ స్థితులు ఉన్న దేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజల సమస్యలు అధ్యయనం చేయాలనే లక్ష్యంతో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి భిన్న మతాలు భిన్న కులాలు భిన్న ప్రాంతాలు భిన్న సంస్కృతులు భిన్న శీతోష్ణస్థితుల మధ్య ప్రజల యొక్క సమస్యలు వాటి పరిష్కార మార్గాలు తెలుసుకునే ప్రయత్నం చేసిన ఏకైక నాయకుడు నవశక పురుషుడు రాహుల్ గాంధీ అన్నారు ఎన్నికలు ధర్మబద్ధంగా జరిగి ఉంటే దేశ బాహుబలి రాహుల్ గాంధీ అని భారతీయులతో పాటు ప్రపంచ ప్రజలందరితో పిలిపించుకునేవారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గోవిందు శంకర శ్రీనివాసన్ మాట్లాడుతూ గాంధీ నెహ్రూ కుటుంబమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని సత్పరిపాలనందించగలిగిన శక్తి ప్రజలను ఐక్యంగా ముందుకు నడపగలిగిన పరిపాలన దక్షత గాంధీ నెహ్రూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని అన్నారు నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పక్షపాత విధానాలు ముస్లింల పట్ల చూపుతున్న వివక్షతకు వ్యతిరేకంగా నేనున్నానని ధైర్యం చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



అక్షర విజేత ,మహాదేవపూర్:
ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కం అశోక్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ జన్మ దినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ రాణి భాయి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మైనార్టీ మండల అధ్యక్షులు ఏజాస్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్, రామారావు, మోతే సాంబయ్య, ప్రణయ్, శంకర్, రవిచందర్, శ్రీను, శివరాజు, మహిళా నాయకురాలు కుంభం పద్మ, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం ఇచ్చిన అందెల శ్రీరాములు , వీరేందర్ గౌడ్ .



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల్ తుక్కుగూడ మున్సిపాలిటీకి అన్యాయం చేస్తే ఊరుకో%శీ%. తుక్కుగూడ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చెయ్యవద్దని భారతీయ జనతా పార్టీ తరుపున మేము డిమాండ్ చేస్తున్నాం.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధిని గాలికి వదిలేసింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ మాదిరిగానే తుక్కుగూడ మున్సిపాలిటీకి అన్యాయం చేస్తుంది. మున్సిపాలిటీలకు ప్రజలు కట్టే నిధులతోనే మున్సిపాలిటీలు ఎంతో కొంత అభివృద్ధి చెందుతున్నాయి తప్ప రాష్ట్ర ప్రభుత్వాలు చేసిందేమి లేదు. తుక్కుగూడ మున్సిపాలిటీకి వచ్చే నిధులను తరలించడం కోసం గ్రేటర్ హైదరాబాద్ లో తుక్కుగూడ మున్సిపాలిటీని కలపడాన్ని ఖండిస్తున్నాం.తుక్కుగూడకు అన్యాయం చెయ్యాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి. తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం, ప్రజల ఆశయాల కొరకు మేము పని చేస్తాం. ఈ కార్యక్రమంలో తుల్లా వీరేందర్ గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్ , చైర్మన్ కంటేకర్ మధుమోహన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.



అక్షర విజేత ,మహాదేవపూర్:
ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపాద చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కం అశోక్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ జన్మ దినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జడ్పిటిసి గుడాల అరుణ, ఎంపీపీ రాణి భాయి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, మైనార్టీ మండల అధ్యక్షులు ఏజాస్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమొద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడాల శ్రీనివాస్, రామారావు, మోతే సాంబయ్య, ప్రణయ్, శంకర్, రవిచందర్, శ్రీను, శివరాజు, మహిళా నాయకురాలు కుంభం పద్మ, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండా కనకయ్య గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నిర్వహించిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్య గౌడ్ పాల్గొన్నడు వారు మాట్లాడుతూ ఏఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశానుసారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రభుత్వ దావాఖానాలో పండ్లు పంపిణీ చేసి ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కేకు కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మర్కుక్ మండల కాంగ్రెస్ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింలు, గోవర్ధన్ రెడ్డి,తిరుపతి రెడ్డి, స్వామి,నర్సింలు, నారం రెడ్డి,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మాజి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ భాయ్ పుణ్య దంపతుల వివాహం 25 సంవత్సరాలు జరిగిన శుభ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మన్సూర్ బాయ్ కి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండల కేంద్రంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నందిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ, యువజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ భూమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీన్, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనడం జరిగింది.

## ఆర్ వి ఎం విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించండి ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్





అక్షర విజేత గజ్వేల్ :
 ములుగు: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి మేడబోయిన మమత ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ ఆర్ వి ఎం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత మూడు రోజుల విద్యార్థులు ఆందోళన నిర్వహించారు అని అన్నారు. ఆర్ వి ఎం లో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని హాస్టల్లో నాణ్యతమైన భోజనం పెట్టడం లేదని ఎక్కువ సమయం క్లాసులకు కాకుండా హాస్పిటల్ లో పని చేపిస్తున్నారని, పబ్లిక్ సెలవులు పెనాల్టీ పేరుతో డబ్బులు వసులు చేస్తున్నారని పలు డిమాండ్ లను పరిష్కరించాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు విద్యార్థుల డిమాండ్ లను సీఈఓ శ్రీనివాస్ రావ్ తో మాట్లాడగా 10 రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
 అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆర్ వి ఎం యాజమాన్యాలు వారితో మాట్లాడుతూ విద్యార్థులు ఇచ్చినటువంటి వారి పది రోజుల్లో డిమాండ్ నెరవేర్చుమని వారు తెలపడం జరిగింది. ఇక్కడ నుంచి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా చూసుకుంటామని వారు ఆర్ వి ఎం యాజమాని తెలిపారు. దాని అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పది రోజుల్లో మీ సమస్యలు పరిష్కరిస్తామని లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు ఆముదలా రంజిత్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కోనేరు ప్రవీణ్, ఆత్తిని హారిక,. తదూరి భరత్ కుమార్, వేముల ప్రవీన్, ప్రణయ్, బండి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మొసలి దాడిలో ఆవు మృతి



అక్షర విజేత, మోర్తాడ్ : మొసలి దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన బాల్కొండ నియోజకవర్గ ఏర్గట్ల మండల కేంద్రంలో సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు మునిమాణిక్యం భూమేష్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో చెరువు కట్టన ఆవు, లేగదూడను కట్టేసి బట్టలు ఉతుకుతున్న సమయంలో నీరు త్రాగడానికి ఆవు, లేగదూడ ఊర చెరువులోకి వెళ్లగా ఆవుపై మొసలి దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందిందని, లేగదూడ తృటిలో ప్రాణాలతో తప్పించుకుందని బాధితులు అన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులకు మొసలి గురించి చెప్పిన పట్టించులేదన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి తమ ఆవు బలైనట్టు ఆరోపించారు. సుమారు 90 వేల రూపాయల నష్టం జరిగిందని ప్రభుత్వ అధికారులు, స్పందించి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. చెరువులో దిగి బట్టలుతుకాలంటేనే భయంతో వణికి పోతున్నాం అంటూ రజకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మొసలిని పట్టుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పురాణిపేట్ లో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో గల పురాణిపేట్ గ్రామంలో డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఘనంగా ప్రారంభం అయింది. డివిజన్ స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా గ్రామ యువజన నాయకులు దైడి సురేష్ విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసన్నీ ఇస్తాయని, దేహ దారుణ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో గెలుపోటములు సహజం అని, స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, దృఢమైన సంకల్పంతో ముందుకు సాగాలని కొనియాడారు. గెలిచినవారు మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలని, ఓడినవారు గెలిచేందుకు పట్టుదలతో పాటుపడాలని, నిరాశ పడవద్దని ఆయన కోరారు. ముందుగా టోర్నమెంట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, కరచాలనం చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్ లో కొనసముందర్, సంతోష్ నగర్ మధ్య రసవత్తరంగ మ్యాచ్ జరగగా సంతోష్ నగర్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన జర్నలిస్ట్ అశోక్ మృతి తీరని లోటు




అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఈనాడు అశోక్ గుండెపోటుతో మరణించడం తీరని లోటు అని ఆర్మూర్ డివిజన్ లోని పత్రికల జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు, మోర్తాడ్ మండల జర్నలిస్టు సోదరులు సాక్షి రిపోర్టర్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్, మోర్తాడ్ మండల సీనియర్ సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు బండి నారాయణ, నవతెలంగాణ విలేకరి విజయ్, సురేష్ గౌడ్, ఉర్దూపత్రిక సాదిక్, సామ్రాట్ అశోక్, ప్రజా కలం రిపోర్టర్, భరత్, రాజు, పి.ఎన్.ఆర్ .పలువురు జర్నలిస్టులు ఆర్మూర్ ఈనాడుసీనియర్ జర్నలిస్టు అశోక్ మృతి తీరని లోటు అని అన్నారు. ఈనాడు సీనియర్ జర్నలిస్ట్అశోక్ ఎవరికి భయపడకుండా, ధైర్యంగా నీతి నిజాయితీగా, వార్తలు రాసి ప్రజల గుండెల్లో, జర్నలిస్టుల, నిలిచిపోయారని వారన్నారు. అంతేకాకుండా డివిజన్ కేంద్రంలోని ఆర్మూర్తో డివిజన్ లోని పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల జర్నలిస్టులు, గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ ఈనాడు అశోక్ అంత్యక్రియలకు తరలి వెళ్లి, ఆయన పార్టీ దేహాన్ని తిలకించి, అంత్యక్రియల్లో కన్నీటి వీడ్కోలుతో అంతక్రియల్లో పాల్గొని, మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందజేశారు. కాకుండా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. గత ప్రభుత్వం వాస్తవాలను జర్నలిస్టులు సేకరించి వార్తలు వ్రాస్తే నేతలు నుండి నాయకుల వరకు బెదిరింపులు ,కేసులు నమోదు చేస్తామనడం, జిల్లా ఆఫీసులో ఫిర్యాదు చేయడం లాంటి సంఘటనలు జరిగిన సంఘటనలు కోకల్లలు, అయినప్పటికీ ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ప్రశాంతంగా ఉంటూ తన ఫలితాలు చేసుకుంటూ వార్తలు రాస్తూ అటు ప్రజల మన్ననలు, పత్రిక జర్నలిస్టుల, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మండలంలో పొందారు. ప్రస్తుత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వల్ల ఇలాంటి సంఘటనలు జరగవని సర్వత్ర జర్నలిస్టులు పేర్కొంటున్నారు. వాస్తవాలు రాస్తే వాటిని సరిదిద్దుకోవాలి గాని, కేసులు పెడతాం, బెదిరింపులకు పాల్పడడం, లాంటివి జరగవని సర్వత్ర జర్నలిస్టులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ కల్పిస్తుందని, అంతేకాకుండా జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మూర్ డివిజన్ ఈనాడు సీనియర్ జర్నలిస్ట్ గుండెపోటుతో మరణించిన కుటుంబానికి ప్రస్తుత ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

## తొర్తిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 2015-2016 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం తొర్తి పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 8 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు పూల మాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

## రాపోల్ రాము గౌడ్ ఆధ్వర్యంలో పాఠశాలలో బుక్స్ పంపిణీ



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ ) సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టపూర్ రాపోల్ రాము గౌడ్ గాయత్రి కుమార్తె సాన్విక పుట్టినరోజు సందర్భంగా బుదవారం ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ మరియు క్రీడా సామాన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఓంకార్, రాధాకృష్ణ ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, హారిక, నవీన, అంగడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దడ లక్ష్మీ రాములు గౌడ్, స్కూల్ చైర్మన్ బాల్ రెడ్డి, యూత్ సభ్యులు సుదర్శన్ గౌడ్, మరియు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకై మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి




అక్షర విజేత (విశాఖ సిటీ) సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ మలేరియా మొదలగు వ్యాధులను నివారించుటకై మీ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు ప్రజలకు సూచించారు, బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డి ఎం హెచ్ ఓ జగదీశ్వరరావు మాట్లాడుతూ రానున్న వర్షకాలంలో రాబోయే అంటూ వ్యాధులు ముఖ్యంగా కీటక జనిత (దోమల ద్వారా) సంభవించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోధకాలు వ్యాధి వంటివి రాకుండా కాపాడుకోవాలి అని తెలిపారు, అలాగే జిల్లా మలేరియా అధికారిణి తులసి రాజ్ మాట్లాడుతూ ముఖ్యంగా దోమల వ్యాప్తి అరికట్టుటకు మీ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా మీ ఇంటి దగ్గర లోపల మురికి కాల్వలో చెత్త చెదారం వేయకుండా మురుగునీరు ప్రవహించే విధంగా చూడాలని కుళాయి లీకేజీ అరికట్టాలని లేనిచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి పెరిగే అవకాశం ఉంటుందని ఎయిర్ కూలర్ లో నీటిని వారానికి ఒకసారి మార్చాలని అలాగే మురుగునీరు నిల్వలు ఉన్న ప్రాంతాలలో వారానికి ఒకసారి కిరోసిన్ లేదా ఆయిల్ చల్లాలని దీనివలన దోమలు బెడద ఉండదని మీ ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన టైర్లు కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగునని, గాంభోజియా అను చిన్న చేపలు దోమలు కుంటలలోనూ వదిలినట్లయితే దోమలను ఆ చేపలు తిని దోమలు లేకుండా చేస్తాయని తెలిపారు, అలాగే ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలువ లేకుండా ప్రతి ఫ్రైడే ను డ్రై డేగా గా పాటించాలని అన్నారు, జిల్లా మీడియా అధికారి బి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలలో పనికిరాని వాడని వస్తువులు గోడౌన్ స్టోర్ రూమ్ లో ఉంచుకోవాలని దోమలను నిర్మూలించడంలో ప్రజలందరూ అవగాహన ఏర్పరుచుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్ జీవన్ రాణి, డి ఐ ఓ బి నాగేశ్వరరావు, డెమో డాక్టర్ ఎన్ సమత, ఆర్ బి ఎస్ కే సమన్వయకర్త నాగభూషణం, ఎంపీహెచ్ ఈ ఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ మండల కేంద్రంలో బుధవారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన నందిపేట్ మండల కాంగ్రెస్ కమిటీ, యువజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ భూమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీన్, ఐలాపూర్ సొసైటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనడం జరిగింది.



## నక్క అయ్యన్నకు ఘన నివాళలు....





అక్షర విజేత, మరికల్/ ధన్వాడ:
మరికల్: నారాయణపేట జిల్లాలోని నర్వ మండల పరిధిలోని ఉందేకోడ్ గ్రామానికి చెందిన నక్క అయ్యన్న నిన్న అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది .నక్క అయ్యన్న మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు పరామర్శించారు. , అనంతరం అమరచింత బీజేపీ మండల అధ్యక్షుడు కుర్వ హరీష్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి , జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి , అజిత్ సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు తీసుకుంటాం -సీపీ కల్మేశ్వర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని హొటళ్ళు, రెస్టారెంటులు, గేమింగ్ జోన్ లు, ఆమ్యూజ్మెంట్ పార్కులు, ఎస్టాబ్లిస్మెంట్ లు సంబందిత శాఖల నుండి ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తున్నారని, దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ కల్మేశ్వర్ సింగెనవార్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. వ్యాపారస్తులు పబ్లిక్ భద్రతకి అవసరమైన నియమనిబంధనలు పాటించకుండా నడిపిస్తున్నారని, ఎవరైన సంబందిత శాఖల నుండి భద్రతకు సంబంధించి అనుమతి తీసుకోకుంటే ఇప్పటి నుండి పోలీస్ లు సంబంధిత శాఖలతో కలిసి దాడులు నిర్వహించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయి అని అన్నారు. ఈ విషయమై జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి అధికారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్లకు, ఎస్.హెచ్.ఓ లకు, ఎస్ఐలకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోగలరు



అక్షర విజేత రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం నందు నిర్వహించబడుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురలీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీలో అమలులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్, గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కి సంబంధించి ఇప్పటివరకు లబ్ధి పొందని వారు ప్రజాపాలన సేవా కేంద్రం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవ కేంద్రమునకు వచ్చేటప్పుడు తమ వెంట ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, ఓటీపీ కొరకు ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసిన నెంబర్ గల ఫోన్ వెంట తీసుకొని రావాలని తెలిపారు.

## మెయిన్ కెనాల్ నుండి పాలేరు పాత కాలువకు నీళ్లు ఇవ్వాలి

### - ఆ దిశగా చర్యలు తీసుకోవాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డికి రైతులు వినతి



అక్షర విజేత నేలకొండపల్లి
నేలకొండపల్లి : నేలకొండపల్లి, మెయిన్ కెనాల్ నుండి పాలేరు పాత కాలువకు నీళ్ల వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ని చెన్నారం, మంద్రాజుపల్లి, కొత్తూరు, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పైనంపల్లి బొదులబండ గ్రామాలకు చెందిన రైతులు కోరారు. పాలేరు పాత కాలువకు నీళ్ళు సరిగా రాకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ప్రసాద్ రెడ్డి కి వివరించారు. రాజేశ్వరపురం గ్రామం వద్ద మెయిన్ కెనాల్ మరియు పాలేరు పాత కాలువకు అనుసంధానం చేస్తూ పైపులు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత న్యాయం చేయాలని కోరారు. తద్వారా ఎండాకాలంలో తాగునీరు, సాగునీరు కి ఇబ్బంది లేకుండా ఉంటుందని చెప్పారు. కాలువలకు అనుసంధానం చేస్తూ ఓవర్ టన్నల్ కడితే రైతులకు మరింత న్యాయం చేసిన వారవుతారని అన్నారు. గత ఇరవై సంవత్సరాలుగా ఈ ప్రపోజల్ ఉన్నప్పటికీ కార్యచరణ దాల్చలేదని ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పది గ్రామాలకు చెందిన రైతుల ఆరు వేల ఎకరాల భూమి ఎండిపోకుండా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీతారామ ప్రాజెక్టు ద్వారా మరియు మున్నేరు నుంచి గ్రావిటి ద్వారా కూడా పాలేరు రిజర్వాయర్ లో నీటి నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంటుందని అన్నారు. రైతుల వినతిని మంత్రి దృష్టికి తీసుకెల్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, యడవల్లి సైదులు, సూరపనేని రామకృష్ణ, తలసీల గోపి, చింతనిప్పు సైదులు, కుక్కల హనుమంతరావు, వందనపు నాగేశ్వరరావు, నెల్లూరి అప్పారావు, వజ్జా శ్రీను, యర్రా బాబు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక తరలిస్తున్న లారీ పై కేసు నమోదు ఎస్ఐ. రంజిత్ కుమార్

అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్రమ ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేసిన ఘటన రామాయంపేట్ లో చోటుచేసుకుంది. ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ శివారు నుండి రామాయంపేటకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని నమ్మదగిన సమాచారంతో సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. లారీ యజమాని బిక్షపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనుమతి లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాహుల్ గాంధీ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మధుయాష్కి గౌడ్



అక్షర విజేత నిజాంసాగర్
కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ కి టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ , మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాహుల్ గాంధీ ని కలిసిన మధుయాష్కి గౌడ్ పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మధుయాష్కిగౌడ్ మాట్లాడుతూ. భారతదేశ ప్రజలకు భవిష్యత్తు ఆశాకిరణం రాహుల్ గాంధీ గారని పేర్కొన్నారు. భారత్ జోడోయాత్ర, భారత్ జూడో న్యాయ యాత్ర లతో దేశాన్ని చుట్టి వచ్చిన రాహుల్ గాంధీ .. దేశ ప్రజలకు భరోసా కల్పిస్తూ, వారి మన్ననలు పొందారన్నారు. విద్వేషం, విభజన రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా దేశ ప్రజల మధ్య ఐక్యత, ప్రేమానురాగాలను పంచుతూ రాహుల్ గాంధీ యాత్ర కొనసాగించారన్నారు. దేశంలో బీజేపీ హవాను నిలువరించి.. ఇండియా కూటమి అధిక స్థానాల్లో గెలుపొందటంలో రాహుల్ గాంధీ గారు కీలక పాత్ర పోషించారన్నారు. దేశానికి రాహుల్ గాంధీ గారు సారథ్యం వహించే రోజు తప్పక వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

అక్షర విజేత

పెబ్బేరు:-కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి, శివ సాయి,రామన్ గౌడు, కరెంట్ రాములు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ లో ఘనంగా రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలు చల్లా నరసింహారెడ్డి





అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాయకుడు భావి ప్రధానమంత్రి ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ ఏడుదొడ్ల సురేందర్రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మరియు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దిలా దశరథ, కర్మాంఘాట్ మాజీ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, కార్పొరేటర్లు తీగల సాయినాథ్ రెడ్డి, గజ్జల రామచంద్ర, అక్కి మాధవి, కో ఆప్షన్ నెంబర్ పల్లె జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పల్లె పాండు,మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కే పద్మ, రంగారెడ్డి జనరల్ సెక్రెటరీ పద్మ రెడ్డి ,రంగారెడ్డి వైస్ ప్రెసిడెంట్ అరుణ, రంగారెడ్డి జనరల్ సెక్రెటరీ తమలపాకుల హర్షాలత, జడ్.పి.హెచ్.ఎస్ చైర్మన్ గంగమ్మ,సోషల్ మీడియా ఇంచార్జి సిద్దిశ్వర్ చారి, ఎన్ఎస్ యు ఐ దీక్షిత్, మట్ట సత్యనారాయణ, ఎరుకుల రవి గౌడ్, రవీందర్ రెడ్డి, జి రవీందర్ రెడ్డి,పైల్లా శేఖర్ రెడ్డి, పారశురాం, కల కుమార్, సైదులు మన్యం,రాజేందర్, రవి కుమార్ యాదవ్, తదితులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

### -బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య కొండపాక



జూన్19అక్షరవిజేత
కుక్కునూరు పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎక్స్ ఎమ్మెల్యే నరసన్న ఆధ్వర్యంలో బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య చేతుల మీదుగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకను జరుపుకోవడం జరిగింది మండలంలోని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచుకోవడం జరిగింది ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాచం నవీన్ పోచమ్మ మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి పి ఎస్ సి ఎస్ మంగోల్ డైరెక్టర్ నరసింహ చారి కుకునూరు పల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కొంతం కరుణాకర్ మంగోల్ శైను సుదర్శన్ చారి కోనాయిపల్లి విక్రమ్ రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం జూన్ 20,2024

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం ఆద్వర్యంలో ఈ నెల 21న నగరంలోని బస్వా గార్డెన్ లో యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఈ సంవత్సరం యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కావున ఎక్కువ సంఖ్యలో యోగా సాధకులు ముఖ్యంగా యువతి యువకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో సమయానికి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు లోకసభ సభ్యులు, శాసనసభ్యులు, ఇతర జిల్లా ప్రభుత్వ అధికారులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 21 వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు బస్వా గార్డెన్ లో జరిగే కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, నగరాలు, పట్టణాలలో ప్రతి పాఠశాలలో, కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను జరపాలని ఆ వేడుకలు యొక్క ఫోటోలను మా యొక్క వాట్సాప్ నంబర్ కు 9100435410 పంపించినట్లయితే వాటిని కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్ సేట్ లో పొందుపరుస్తామని అన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు




అక్షర విజేత / పెంట్లవెల్లి
కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ జన్మదినం పురష్కరించుకొని గోపాలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల గోపాల్ యాదవ్ మాట్లాడుతూ,రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు పర్యటించి ప్రజలకు మేలు చేయాలన్న తపనతో నిరంతరం పోరాడుతున్నటువంటి యువనేత రాహుల్ గాంధీ అని ప్రజలకు మేలు చేయాలన్న మీ తపన ఎంతో మెచ్చుకోదగ్గది.బాధలో ఉన్న ప్రతి ఒక్కరి కన్నీరు తుడవడానికి మీరెప్పుడూ ముందుటారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పథకలను అమలు చేస్తుందని అన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బా లోకం గౌడ్, ప్రభాకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, వెంకట నరసింహారెడ్డి,కాటమణి వెంకటస్వామి గౌడ్, టైలర్ కృష్ణయ్య గౌడ్, రాజు ఖాదర్ పాషా, పాపిరెడ్డి, పరమేష్ గౌడ్,కాసిం కాంగ్రెస్ పార్టీ, యువ నాయకులు సిరిగిరి శంకర్, బోయ అంజి, మద్దూరి వెంకటేష్, లక్ష్మణ్, పురేందర్, బాలరాజు, ప్రవీణ్, శ్రీను,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాగి గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిపిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో ని మాగి గ్రామంలో బుధవారం రోజున కాంగ్రెస్ ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కాంగ్రెస్ నాయకులు బాల సాయిలు అన్నారు కేక్ కట్ చేసి చిన్న పిల్లలకు స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల సాయిలు కుర్మా సాయిలు మేంగారం సాయిలు  నరేష్ చిన్నారులు సందీప్ రాజేష్ రాములు గంగారం పాల్గొన్నారు

## విద్యాహక్కు చట్టం 2009 ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల వివరాలు

### సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత ఎఫ్ డబ్ల్యూ ఓ ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్




జిఓ. ఎంఎస్ న.42 తేది.01-01-1994 ప్రకారం ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలి. వసూలు చేసిన ఫీజుల నుండి 50శాతం మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి. ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించాలి.
జి ఓ ఎం సి న.42 తేది. 30-07-2010 ప్రకారం ఫీజులు పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ డి ఎఫ్ ఆర్ సి అనుమతి తీసుకోవాలి. డి ఎఫ్ ఆర్ సి గా వ్యవహరిస్తారు.
జి ఓ ఎం సి న.246 ప్రకారం పాఠశాలలా నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. సిబియస్ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో  పేరెంట్ టీచర్ అసోసియేషన్  ఏర్పాటు చేసుకోవాలి. ఈ అసోసియేషన్ లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలి. వీరిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలి.
జి ఓ ఎం సి న.91 తేది:-06-08-2009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ రూ. 100,రిజిస్ట్రేషన్ ఫిజుగా రూ. 500, రిఫన్డబుల్ కాషన్ డిపాజిట్ రూ. 5000 లకు మించకుండా తీసుకోవాలి. జీవో లోని సెక్షన్ 1(సి) ప్రకారం పాఠ్య పుస్తకాలు, స్టేషనరి, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న కచ్చితమైన నిబంధనలేమి పెట్టరాదు. వీటి అమ్మకాలను పాఠశాలలలో కౌంటర్లుఏర్పాటుచేయరాదు విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు
5) %జడణూజు ్రాతీశీషె =ష.చీశీ%. 780 తేది:-16-08-2013 సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్స్ ప్ట్, ఈటెక్నో, ఈ శాస్త్ర అన్న తోకలేవి తగించరాదు. కేవలం పాఠశాల అని మాత్రమే బోర్డుపై ఉంచాలి విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రెవేట్ పాఠశాలలో 25శాతం సీట్లు కేటాయించ బడింది. పిల్లల వయస్సు 6 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిన ప్రైవెట్ విద్యా సంస్థలలో నివాసం ప్రాంతం నుండి 1కిలోమీటర్ పరిధిలోని పాఠశాలలు 10 పాఠశాల వరకు నమోదు చేసుకోవచ్చు. లాటరీ పద్దతిలో ఆయా పాఠశాలల లో సీట్లు కేటాయించబడుతుంది. 1వ. తరగతి చేరికతో ప్రారంభమై పిల్లలు చదువు 8వ తరగతి వరకు అదే పాఠశాలలో కొనసాగుతుంది. పాఠ పుస్తకాలు పాఠశాల యూనిఫాం తదితరులు ఉచితంగా పాఠశాల వారే ఇవ్వాలి ఇందు ఖర్చు మొత్తం ప్రభుత్వం ప్రైవెట్ పాఠశాల వారికీ ఇస్తారు

## మహేశ్వరం లో ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### జననేత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు





అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం మండల్ కేంద్రం లో  కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు  కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు  ఈ  కార్యక్రమంలో ఎంపీపీ సునీత ఆంధ్య నాయక్ , మాజీ ఎంపీపీ రఘు మా రెడ్డి, మాజీ ఎంపీటీసీ బంగారిగళ్ళ  లాజర్, వత్తుల రఘుపతి, శివాలయం చైర్మన్  అల్లే కుమార్,పోతర్ల  తిరుపతయ్య,రాకేష్,స్వర్ణకంటి చంద్రయ్య, దేవేందర్,చందు, రవి, ప్రకాష్,శంకర్, తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో మురికి కాలువల మరము పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది

అక్షర విజేత నస్రుల్లబాద్
నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా మురికి కాలువను షాప్ చేయించారు అలాగే మృతి కాలువల వెంట ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి వేశారు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఈ పారిశుద్ధ్య పనులను చేస్తున్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు

## రంగదాంపల్లి చౌరస్తాలో పాన్ షాప్ పై పోలీసుల దాడి




అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగదాంపల్లి చౌరస్తాలో మహమ్మద్ హమీద్ తండ్రి అక్బర్,  నసీర్ నగర్ సిద్దిపేట పట్టణం అతను దాబా పక్కన పాన్ షాప్ లో ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు అంబర్, బ్లూబుల్, అమ్ముచున్నాడని నమ్మదగిన సమాచారంపై త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్  సిబ్బందితో కలిసి వెళ్లి పాన్ షాప్ లో తనిఖీలు చేయగా ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు టొబాకో ప్యాకెట్లు  విలువ 8,000/- వేల  రూపాయల విలువ గలవి సీట్ చేసి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు
ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక,  పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన  మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ లోకి చేర్చుకో వద్దు నియోజకవర్గం వ్యాప్తంగా నిరసనలు పోచారం శ్రీనివాస్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్నం




అక్షర విజేత ఆర్సి ఇన్చార్జి జుక్కల్
కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో మాజీ శాసనసభాపతి బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు వస్తున్న ఊహగానాలు కాంగ్రెస్ పార్టీలో అలజడి సృష్టిస్తుంది . ఎమ్మెల్యే వర్గాల నుంచి ఎలాంటి చేరిక ,కూడిక ప్రకటన విడుదల కాకుండానే బాన్సువాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి మండలాల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యతిరేకంగా మీడియా సమావేశాలు దిష్టిబొమ్మల దహనాలు కొనసాగుతున్నాయి. ఈనెల 29న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఊహ గానాలు వెలువడుతున్న నేపథ్యంలో ,బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ఆందోళనలు మొదలయ్యాయి. ఇప్పటివరకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గాని, ఆయన కుటుంబ సభ్యులు గానీ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్లో చేరుతున్నట్లు ప్రకటించకుండానే ,బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారంపై వ్యతిరేకంగా ప్రచారాలు మొదలుపెట్టారు. ప్రతి మండల కేంద్రంలో మీడియా సమావేశాలు నిర్వహిస్తూ, బాన్స్వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దు అంటూ ప్రకటనలు చేస్తున్నారు . 30 ఏళ్లుగా అధికారంలో ఉండి ఎంతోమంది సీనియర్ నాయకులు ఎదగనివ్వకుండా తొక్కి వేసి పోచారం శ్రీనివాస్ రెడ్డి, 30 ఏళ్లుగా బాన్స్వాడ సామ్రాజ్యాన్ని ఏలినట్లు.. ఇప్పుడు అధికారం పోగానే మళ్లీ అధికారం కోసం కాంగ్రెస్ గుటిలోకి చేరడానికి



## పెండ్లి సంబంధాలకు మ్యారేజ్ బ్యూరో సెంటర్లు ఎంతో ఉపయోగకరం
### అద్విక మ్యారేజ్ బ్యూరో సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పెండ్లి సంబంధాలకు మ్యారేజ్ బ్యూరో సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని ముద్ద మల్లప్ప చౌరస్తాలోని అద్విక మ్యారేజ్ బ్యూరో సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మ్యారేజ్ బ్యూరో సెంటర్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ మ్యారేజ్ బ్యూరో సెంటర్లను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. మ్యారేజ్ బ్యూరో సెంటర్లలో అన్ని కులాలకు, మతాలకు సంబంధించిన సంబంధాలను చూస్తారని పేర్కొన్నారు. మోహన్ బాబు మ్యారేజ్ బ్యూరో సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, వివాహ సంబంధాలను చూసుకోవడానికి మ్యారేజ్ బ్యూరో సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. యువత తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ఏదో ఒక వృత్తిని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అద్విక మ్యారేజ్ బ్యూరో సెంటర్ ప్రోప్రైటర్ మోహన్ బాబు మాట్లాడుతూ, మా దగ్గర అన్ని కులాల, మతాలవారికి మొదటి, రెండవ పెళ్లి వారికి పెళ్లి సంబంధాలు చూడబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వికారాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు కామారెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు కార్పొరేషన్ ల విలిన ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి... అందెల



అక్షర విజేత మహేశ్వరం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో ఉన్న సుమారు 30 మున్సిపాలిటీలు 7 మున్సిపల్ కార్పొరేషన్ లును విలీనం చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిప్రాధానను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు
ఈరోజు తుక్కుగూడ మున్సిపాలిటీలో చైర్మన్ కాంటేకర్ మధుమోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూల వీరేందర్ గౌడ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ ఫోర్ లీడర్ శివకుమార్ గౌడ్ , స్థానిక కౌన్సిలర్లు రాజమ్మోని రాజు, భాకి విలాస్, భావన సుధాకర్, బోద యాదగిరి రెడ్డి,పద్మ శివయ్య గౌడ్, కాటం భాస్కర్ గౌడ్, శీను నాయక్, ఆంజనేయులు,రాజు, దేవేందర్ నాయక్, మరియు బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొని తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేయడం జరిగింది

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ని నిరాసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



కొండపాక జూన్19అక్షరవిజేత
పేపర్ లీకేజ్ వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ఎర్ర బోయిన తినేష్ యాదవ్ అన్నారు నీట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ వివిధ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొండపాక మండలంలోని వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజ్ అయిన మోడీ నోరు మెదపకపోవడం ఆశ్చర్యకరం నేషనల్ టెన్సిటింగ్ ఏజెన్సీని వెంటనే రద్దుచేసి పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జడ్పించి బాదితులను చట్టం ప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో కొండపాక మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బట్ట పరశురాములు, ఎస్సీ సెల్ కొమ్ము మల్లికార్జున్ మాదిగ , కొండపాక మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, అంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అంజయ్య గౌడ్, మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీఫ్, కొలుపుల గంగాధర్ బ్రహ్మం, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సన్నీ, సిద్ధులు, కనకయ్య, పాల్గొన్నారు

## అఖండ మెజారిటీ అందించిన ప్రజల కోసం కష్టపడతా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల ఎంపీ గెలుపు కోసం అఖండ మెజార్టీ అందించిన ప్రజల కోసం ఐదేళ్లపాటు అభివృద్ధికి కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు, జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బి జె ఆర్ చౌరస్తాలో బిజెపి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి గార్డెన్ లో పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి బీజేపీ కార్యకర్తకు ధన్యవాదాలు అని అన్నారు. చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, 5 సంవత్సరాల పాటు చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు .



అక్షర విజేత నసురుల్ల బాద్
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ డేటా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ నాయకులు శు భాకాంక్షలు తెలిపారు . ఇలాంటి పుట్టినరోజులు రాహుల్ గాంధీ మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు అయినాల లింగం దు ర్కి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ మిర్జాపూర్ సొసైటీ చైర్మన్ రాంబాబు మాజీ జెడ్పిటిసి కిషోర్ యాదవ్ ఎంపిటీసీ కుమ్మరి నారాయణ మాజీ సర్పంచ్ చంటి కో ఆప్షన్ నెంబర్ వాజిద్ హుస్సేన్ మండల కార్యదర్శి శివప్రసాద్ మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్ మాజీ సర్పంచులు నారా గౌడ్,శాంతయ్య, అన్నం సత్యనారాయణ భాగ్య నాయక్ సీనియర్ నాయకులు సాయ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**-అభ్యర్థులు వెబ్సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి**

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూన్ 24 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వెల్ఫేర్ ఆఫీసర్ల నియామక రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. పరీక్ష ప్రారంభమయ్యే మూడు రోజుల ముందు నుండి కమిషన్ వెబ్సైట్ ద్వారా హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని అభ్యర్థులకు సూచించారు. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. పరీక్షల సందర్భంగా పాటించాల్సిన నిబంధనల గురించి అభ్యర్థులు పూర్తి అవగాహన ఏర్పరుచుకోవాలని సూచించారు. బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. మార్నింగ్ సెషన్ కు సంబంధించి ఉదయం 8.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతిస్తారని, 9.30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యాహ్నం సెషన్ పరీక్షకు ఒంటి గంట నుండి కేంద్రం లోనికి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2.00 గంటలకు గేట్లు మూసివేస్తారని అన్నారు. గేట్లు మూసివేసిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను అనుమతించడం ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్ ఫోన్లు, టాబ్లెట్లు, పెన్ డ్రైవ్లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్లు, లాగ్ బుక్లు, లాగ్ టేబుల్లు, వాలెట్, హ్యాండ్బ్యాగులు, పౌచ్లు, రైటింగ్ ప్యాడ్లు, నోట్స్, లూజ్ షీట్లు వంటివి తీసుకురాకూడదని, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, రికార్డింగ్ సాధనాలు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు షూస్ కాకుండా చెప్పులు ధరించి రావాలని సూచించారు. అభ్యర్థులు తమ వేళ్లపై బయోమెట్రిక్స్ రికార్డింగ్కు ఆటంకం కలిగించే మెహెందీ, తాత్కాలిక టాటూలు లేదా ఏదైనా అబ్స్ట్రక్టివ్ మెటీరియల్ కవర్లు కలిగి ఉండకూడదని సూచించారు. హాల్ టికెట్ లో పొందుపర్చబడిన పరీక్షా కేంద్రాన్ని అభ్యర్థులు ముందుగానే వెళ్లి పరిశీలించుకుంటే పరీక్ష రోజున గందరగోళానికి గురయ్యే పరిస్థితి ఉండదని హితవు పలికారు. పరీక్షకు హాజరయ్యే ముందు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్సైట్లో అందుబాటులో ఉంచిన మాక్ టెస్టును అభ్యర్థులు క్షుణ్ణంగా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. విలువైన వస్తువులు వెంట తెచ్చుకోవద్దని తెలిపారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు







అక్షర విజేత
పెబ్బేరు:-కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి, శివ సాయి,రామన్ గౌడు, కరెంట్ రాములు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.బుధవారం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి, శివ సాయి,రామన్ గౌడు, కరెంట్ రాములు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత మెగా హెల్త్ క్యాంప్.





అక్షర విజేత నస్రుల్లాబాద్

నసురుళ్లబాద్ మండల కేంద్రంలో బుధవారము గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రూప్ ఆఫ్ హె నుల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ వారి సహకారం తో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా తహసిల్దారు ప్రవీణ్ కుమార్ సాధారణ వైద్య పరీక్షలు చేయించుకుని ఈ హెల్త్ క్యాంప్ ని ప్రారంభించడం జరిగింది.

మెడికవర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దత్తు రాజు, పల్మనాలజీ స్పెషలిస్ట్ ప్రశాంత్, దాదాపు 400 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సహాయం అందించడానికి గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ మరియు మెడికవర్ హాస్పిటల్ వారు చేస్తున్న కృషిని అభినందించారు ప్రజలు ఇటువంటి అవకాశాలను వినియోగించుకుని వైద్యుల సలహాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు

ఈ సందర్భంగా డాక్టర్ దత్తు రాజు మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ వ్యవస్థాపకులు నరేష్ రాథోడ్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా విష జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించడానికి మరియు బీపీ, షుగర్ లాంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సహాయం అందించడానికి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు

ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ అధ్యక్షులు నందు పటేల్, దుర్కి సొసైటీ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ అధ్యక్షులు సురేష్ కుమార్ శివ ప్రసాద్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం.

**గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రజల కుండ సిబ్బంది ప్రతిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలి.**

**ఎంపీ ఓ రాము.**



అక్షర విజేత నసురుల్లాబాద్

నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాము కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి తో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో సిజనల్ వ్యాధులు ప్రజల కుండ ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు, డ్రైనేజీలు, మురికి కాలువలు, పైప్ లైన్ లిక్కేజీలు, లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ స్కీములు సంబంధించిన పూర్తి చేయాలని ఆదేశించారు . అంతేకాకుండా ఇప్పటికై అయినా అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని అదేవిధంగా పంచాయతీ సిబ్బంది చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. పంచాయతీలో పన్నులు 100% వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో

## కందుకూరు లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు లో జననేత బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి కాబోయే బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్బంగా కందుకూరు మండల్ కేంద్రం లో జడ్పిటిసి బొక్క జంగారెడ్డి,ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతు కాబోయే బావి బారత ప్రదాని రాహుల్ గాంధీ, త్యాగల కుటుంబం లొ పుట్టిన ఆణిముత్యం ఆని కల్మషం లెని పెద ప్రజల పట్ల ఆప్యాయత చుపె నాయకుడు మన రాహుల్ గాంధీ గారె, ఆని ఈ సందర్భంగా కొనియాడారు

తాత, నాయనమ్మ, తండ్రి అందరు కూడా ప్రధానిగా దేశంకోసం పని చేసారు. దేశం కోసం ప్రాణాలు కూడా త్యాగం చేసారు. ఇప్పుడు రాహుల్ గాంధీ, కి రాజకీయం అవసరం కూడా లేదు. ఎందుకంటే స్వతంత్రం రాకముందే జవహర్ లాల్ నెహ్రు కుటుంబం దేశంలో ధనవంతులు. కానీ ధనవంతులు అనే అహం వాళ్ళ మనుషుల్లో రవ్వంత కూడా కనిపించదు. ఏ కుటుంబంలో అయిన ఇద్దరి ప్రాణాలు కోల్పోతే మూడో వ్యక్తి రాజకీయంలో రావాలంటే కొంచం భయపడతారు. కానీ రాహుల్ గాంధీ, మాత్రం ఎంత అవమానించిన కూడా భరిస్తూ, ఎంత పప్పు అని హేళన చేసిన కూడా సహిస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్న దమ్మున్న లీడర్ రాహుల్.

పేదరికం నిర్మూలనకు ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి, ఎలాంటి పథకాలు పెట్టాలి అనే మేనిఫెస్టో ప్రజల్లో తీసుకెళ్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ,, సర్జికల్ స్ట్రైక్, అని ఐదు సంవత్సరాలు దేశాన్ని, వ్యవస్థలను నాశనం చేస్తున్న ఫేకు గాడు మోడీ అని గుర్తు చేసారు.

ఈ కార్యక్రమం లో

వైస్ ఎంపీపీ గంగుల.శమంత ప్రభాకర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, మండల్ కో ఆర్డినేటర్ మొహ్మద్ అప్జల్ బేగ్ జిల్లా జనరల్ సెక్రటరీ బొక్క భూపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, సరికొండ జగన్ సౌడపు వెంకటేష్ గౌడు సోషల్ మీడియా ఇంచార్జి ఎగ్గిడి జగదీష్,సభవత్ గణేష్ నాయక్,చిర్ర సాయిలు, మంద సాయిలు,అనేగోని పాండు గౌడ్, వరికుప్పల బాబు,గండు నర్సింహా,ఏం డి మొయినొద్దీన్,యుగంధర్ గౌడ్,కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి,బొక్క దేవేందర్ రెడ్డి,ఏకుల మహేందర్,మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్,చేగురి మల్లేష్,కాకి నర్సింహా,పెరుమాళ్ళ.శేఖర్,జాపల బాలరామ్, జ్ఞానేశ్వర చారి,రుప్ల నాయక్,తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ 54జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేతలు



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ, పోషాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని,దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశ భవిష్యత్తును మార్చి యువతను సరైన దిశలో మళ్లించిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ డబ్బులు విడుదల చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.కానీ 2019వరకు పాస్ బుక్కులు ఉన్న వారికి మాత్రమే డబ్బులు జమ చేస్తూ 5సంవత్సరాలుగా కొత్త పాస్ బుక్కు లు చేయించుకున్న వారికి పంగ నామాలు పెట్టారని అన్నారు. నిజంగా ప్రధాని మోడీకి రైతులపై ప్రేమ ఉంటే పాసుబుక్కు కలిగిన ప్రతి ఒక్క రైతుకు డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బర్ల బాబు, మరుపట్ల సాయి కుమార్ , మైదం బుచ్చిమల్లు, ఎద్దు రాజు, సమ్మెట రాజు, లెల్లెల యాకకదర్శనం మల్లెపాక సాయిలు, ఇద్దయ్య, రంగు సంతోష్, జోగుల పరుశరాములు, ఏలియా, తాటికాయల రాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-కేక్ కటింగ్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన...**

**-గ్రామపార్టీ అధ్యక్షుడు మాడూరి మల్లేష్...**



అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట:వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,టీపీసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు మాడూరి మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఐనవోలు మండలం పంతిని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపార్టీ అధ్యక్షుడు మాడూరి మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేకు కటింగ్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గం

ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు జుక్కల్ నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

బిచ్కుంద మండల అధ్యక్షులు గంగాధర్ మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించారు

అనంతరం విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

డోంగ్లీ మండల అధ్యక్షులు బస్వరాజ్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, చెట్లు నాటారు..

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్ వార్ వినోద్ గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు..

అనంతరం జుక్కల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు

## ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోగలరు



అక్షర విజేత రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం నందు నిర్వహించబడుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీలో అమలులో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకు గ్యాస్, గృహ జ్యోతి పథకం కింద కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కి సంబంధించి ఇప్పటివరకు లబ్ధి పొందని వారు ప్రజాపాలన సేవా కేంద్రం పురపాలక సంఘ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవ కేంద్రమునకు వచ్చేటప్పుడు తమ వెంట ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, ఓటీపీ కొరకు ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసిన నెంబర్ గల ఫోన్ వెంట తీసుకొని రావాలని ప్రజా పాలన సేవ కేంద్రమునకు వచ్చేటప్పుడు తమ వెంట ప్రజా పాలన రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, ఓటీపీ కొరకు ప్రజాపాలన దరఖాస్తులో నమోదు చేసిన నెంబర్ గల ఫోన్ వెంట తీసుకొని రావాలని తెలిపారు..

విజేత
గురువారం జూన్ 20,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION
STAY CONNECTED


## ద్విచక్ర వాహనంపై నుంచి పడి భార్య భర్తలు మృతి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నిజామాబాద్ కోటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం పై నుండి పడి భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో కోటగిరి నుండి స్వగ్రామమైన కొత్తపల్లికి సాయిబాబా 52 పోషవ్వ 48 సంవత్సరాలు ద్విచక్ర వాహనంపై అదుపుతప్పి కింద పడడంతో భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఏ క్లాస్పూర్ గ్రామం వద్ద ద్విచక్ర వాహనం పై నుండి పడి మృతి చెందినట్లు స్థానికులు వెల్లడించారు. అయితే వీరు ప్రమాదవశాత్తు వాహనంపై నుండి పడి చనిపోయారా? ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి చనిపోయారా? అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కోటగిరి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మండల కేంద్రంలో మురికి కాలువల మరము పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది



అక్షర విజేత నస్రుల్లబాద్
నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా మురికి కాలువను షాప్ చేయించారు అలాగే మృతి కాలువల వెంట ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి వేశారు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఈ పారిశుద్ధ్య పనులను చేస్తున్నట్టు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు

## 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్రం ఆద్వర్యంలో ఈ నెల 21న నగరంలోని బస్వా గార్డెన్ లో యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో ఈ సంవత్సరం యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కావున ఎక్కువ సంఖ్యలో యోగా సాధకులు ముఖ్యంగా యువతి యువకులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో సమయానికి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు లోకసభ సభ్యులు, శాసనసభ్యులు, ఇతర జిల్లా ప్రభుత్వ అధికారులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 21 వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు బస్వా గార్డెన్ లో జరిగే కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, నగరాలు, పట్టణాలలో ప్రతి పాఠశాలలో, కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను జరపాలని ఆ వేడుకలు యొక్క ఫోటోలను మా యొక్క వాట్సాప్ నంబర్ కు 9100435410 పంపించినట్లయితే వాటిని కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్ సేట్ లో పొందుపరుస్తామని అన్నారు.

## బైకును ఢీకొన్న లారీ
## తల్లి, కూతురు దుర్మరణం
## వికారాబాద్ జిల్లా తాండూరు సమీపంలో దుర్ఘటన

అక్షర విజేత,తాండూరు :



ఓ లారీ రెండు బైకల ను డీ కొట్టడంతో ఓ బైక్ పై వెళ్తున్న తల్లి, కూతురు అక్కడిక్కడ దుర్మారణం చెందగా అదే బైకు పై ఉన్న తండ్రి, కొడుకు గాయాలతో బయట పడ్డారు. ఈ విషాద కర సంఘటన బుధవారం వికారాబాద్ జిల్లా తాండూర్ సమీపంలో ని కాగ్న నది వంతెన సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్ లు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్రాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు భార్య అనిత, కూతురు హృతిక, కుమారుడు తో కలిసి బుధవారం యాలాల మండలం కేంద్రం లోని ఆధార్ కేంద్రం కి వెళ్లి తిరిగి సాయంత్రం వారి గ్రామానికి వెళుండగా తాండూర్ కాగ్నా నది వంతెన సమీపంలో కి రాగానే లారీ బైక్ ను డి కొట్టడంతో బైక్ పై వెనుక కూర్చున్న తల్లి అనిత, కూతురు కృతిక క్రింద పడటంతో తల్లి అనిత తలకు తీవ్ర గాయమై మృతి చెందిన కూతురు హృతిక తలపై లారీ వెళ్లడం తో కూతురు దుర్మరణం చెందారు.ఇదిలా ఉంటే అంతకు ముందు అదే లారీ మరో చోట బైకను డీ కొట్టడంతో ఆ బైక్ పై ప్రయానిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రి కి తరలించారు.ఈ ప్రమాదం పై యాలాల ఇంచార్జ్ ఎస్సై విట్టల్ రెడ్డి ప్రమాదం పైఏసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మీరు ఆదరించారు ..అధైర్య పడకండి ..నేను అండగా ఉంటా
## సత్యవేడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్



అక్షర విజేత కేవీబీపురం
తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ కేవీబి పురం వైసిపి నేతలు కార్యకర్తలు అధైర్య పడవద్దు అని (అధికారం రాలేదని) సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల వైసీపీ నేతలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సత్యవేడు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్ తెలిపారు బుధవారం కే వి బి పురం మండలంలోని సదాశివ పురం గంగ జాతర సందర్భంగా స్థానిక సర్పంచి రామ్మోహన్ వర్మ (సర్పంచ్ల సంఘం అధ్యక్షులు) ఆహ్వానం మేరకు మండల పార్టీ నేతలతో కార్యకర్తలతో కలిసి జాతరలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో నూకతోటి రాజేష్ మరియు నేతలు పాల్గొన్నారు అనంతరం రామ్మోహన్ వర్మ ఏర్పాటుచేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా నూతన రాజేష్ మాట్లాడుతూ వైసీపీ నేతలు కార్యకర్తలు అధైర్య పడవద్దని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డారని మీ కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోనని ఆయన తెలిపారు మండల కన్వీనర్ కృష్ణయ్య జడ్పిటిసి మునెమ్మ వైస్ ఎంపీపీ సరస్వతి రమేష్ దేరాల శ్రీనివాస్ యాదవ్ బీసీల అధ్యక్షులు హరిబాబు సర్పంచ్ గిరిబాబు ఎంపీటీసీ అయ్యప్ప మణికంఠ మాజీ జడ్పిటిసి డేవిడ్ అరుణ్ కుమార్ తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచి రామ్మోహన్ వర్మ నూక తోటి రాజేష్ ను ఘనంగా సత్కరించారు

## తునిలో యనమల దివ్య విజయోత్సవ సభ

అక్షరవిజేత ,కోట నందూరు :





తుని నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ చారిత్రాత్మక విజయాన్ని అందుకుని ఎమ్మెల్యేగా యనమల దివ్య తుని పట్టణానికి ప్రప్రథమంగా విచ్చేస్తున్న శుభ సందర్భంలో ఎన్డీయే కూటమి విజయోత్సవ సభకు సన్నద్ధమైంది. ఈనెల 23న పట్టణంలో విజయోత్సవ సంబరాలు అట్టహాసంగా జరగనున్నవి. సాయంత్రం 4 గంటలకు యనమల దివ్య టౌన్ టీడీపీ కార్యాలయానికి చేరుకుంటారు. అనంతరం ఎన్డీయే కార్యకర్తలతో నాయకులు అభిమానులతో అక్కడ్నుంచి భారీ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొంటారు.జీఎస్టీ రోడ్డు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్, మెయిన్ రోడ్డు,ఆంజనేయ స్వామి గుడి మీదుగా రాజా గ్రౌండ్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో దివ్య పాల్గొంటారు.విజయోత్సవ సభ ఏర్పాట్లను సీనియర్ నాయకులు యనమల రాజేష్,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్. చింతంనీడి అబ్బాయి,కూసుమంచి సత్యనారాయణ,మల్ల గణేష్, పరవాడ తాతబాబు, శ్రీనివాసరాజు,కుక్కడపు బాలాజీ .బోడపాటి శ్రీను,షేక్ బాబ్జీ,ఎస్కే వల్లి,ఇస్సాక్,నార్ల రత్నాజీ, దంతులూరి బాబు,సిద్దాంతపు సత్తిబాబు,జల్లు వాసు,కూరపాటి రఘు,అల్లు రాజు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సహకార మహిళా పొదుపు సంఘాలకు ఆర్థిక మరియు విత్త నిర్వహణపై అవగాహన సదస్సు





అక్షరవిజేత,హైదరాబాద్ప్రతినిధి :
అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున కవాడిగూడ డివిజన్ పరిధిలో దోమలగూడ బండానగర్ కమ్యూనిటీ హాల్ లో సహకారమహిళా పొదుపు సంఘాలకు హార్ధిక మరియు విత్త నిర్వహణపై (ఎకనామిక్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ ) అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యు సి డి ఆర్ పి వెంకటేశ్వరి పాల్గొనడం జరిగింది,వెంకటేశ్వరి మాట్లాడుతూ హార్థిక నిర్వాహణ లక్షణాలు నెరవేర్చుటకు సంపాదించిన రూపాయలను సమర్థవంతంగా వ్యక్తిగత కుటుంబ అవసరాలు తీర్చుకొనుటకు ప్రణాళిక చేసుకోవాలి అత్యవసర నిధులు ప్రణాళిక బద్ధంగా వాడుకోవాలి వీలైనంతవరకు సంపాదనలో ప్రణాళిక బద్ధంగా పొదుపు చేసుకోవాలి అని పొదుపు సంఘాల మహిళలకు తను సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అప్స సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ సంపాదించిన డబ్బును ప్రణాళిక ద్వారా ఖర్చు పెట్టి కొంత పొదుపు చేసినప్పుడే తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవచ్చునని ప్రణాళిక ప్రకారం ఏ విధంగా చెల్లించాలి మనం వేసుకున్న ప్రణాళిక ద్వారా తమ సమస్యను ఏ విధంగా పరిష్కరించుకోవాలి అని సూచనలు ఇవ్వడం జరిగింది పది సంవత్సరాలకు ఒకసారి వ్యక్తిగతంగా సామాజిక ఆర్థికంగా మార్పు వచ్చినప్పుడే మీరు తమ గమ్యాన్ని చేరుకుంటారు అని అన్నారు సంపాదనలో పొదుపు చేయడం చాలా ఉత్తమం అని పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అప్స ప్రతినిధి శ్రావణి మాట్లాడుతూ మహిళలు హార్థికపరంగా పొదుపు అవలంబిస్తేనే అన్ని రంగాల్లో ముందుకు సాగుతామని ప్రతి ఒక్కరూ ప్రణాళికబద్ధంగా పొదుపు చేసి జాగ్రత్తగా హార్థిక విత్త నిర్వహణ చేసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో అప్స ప్రతినిధి లావణ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనిమహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా శక్తిని తక్కువ అంచనా వేయొద్దని అందరూ సహకార సంఘంతోసంఘటితమైహార్థిక వ్యవహారాలలో పొదుపును అవలంబిస్తే ముందుకు కొనసాగించడానికి ఆర్థిక నిర్వహణ ప్రణాళిక తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ప్లానింగ్ సంస్థ ప్రతినిధులు వనిత శ్రీనివాస్ పొదుపు సంఘాల మహిళలు మరియు ప్రతినిధులు అంగన్వాడి ఉపాధ్యాయులు పుష్పలీల సరస్వతి రోడా మిశ్రీ కళాశాల విద్యార్థులు మహేందర్ శ్రీనిధి మరియు పల్లవి పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ.....
## ఫిజియోతెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు.



అక్షర విజేత, కోటనందూరు.
స్థానిక మండలంలో కోటనందూరు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం బుధవారం జరిగినది. సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఐ ఈ ఆర్ పి లు నాగ గోవిందు, నారాయణ రావు ల ఆధ్వర్యంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వర రావు ప్రత్యేక అవసరాలు చిన్నారులకు అవసరమగు పలు రకాలు వ్యాయామాలు చిన్నారులు చేత చేయించారు. కేంద్రం నేర్చుకునే విద్య ను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చని అన్నారు. మిగిలిన వారు ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, ఆయా, విద్యార్థిని విద్యార్థు లు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజేత

గురువారం జూన్ 20,2024

హైదరాబాద్

అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION




## బొకేలు శాలువాలతో కాకుండా పెన్నులు పుస్తకాలతో కలవాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి బొకేలు శాలువలతో కాకుండా పెన్నుల పుస్తకాలతో కలవాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కోరారు.వికారాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో వస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... నన్ను మర్యాద పూర్వకంగా కలవడానికి విచ్చేయుచున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, బొకేలతో కాకుండా పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర స్టేషనరీతో రావాలని ఆయన కోరారు. అందరూ పేద విద్యార్థులకు సహాయం చేసినట్టు ఉంటుందని వీటిని అనుసరించాల్సిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



కొండపాక జూన్19అక్షరవిజేత

కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో వెలికట్ట %శ% రోడ్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంభారాలు చేసుకోవడం జరిగింది

ఇట్టి కార్యక్రమంలో యువజన అధ్యక్షులు, పర్శరాములు, ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లికార్జున మాదిగ, మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్, సీనియర్ నాయకులు,తాళ్లపల్లి అంజయ్య,మంగలి శ్రీను, సిద్దులు,బ్రాహ్మం, నాగరాజు శ్రీకాంత్ అడ్వాకేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్, ఎన్ ఎస్ యు ఐ త్రినేష్, బి.నరేంధర్ రావు,నాల్గం కనకయ్య. షాంభయ్య, మిద్దె సురేష్,మాజీ ఉప్ప సర్పంచ్ రమేష్,డీజే నర్సింలు, కొలుపులగంగాధార్,శ్రీనివాస్ రెడ్డి,చుక్కయాదయ్య,పర్శరాములు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా అధికారులతో ప్రభుత్వ సలహాదారు భేటీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం నిజామాబాద్ జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన ఈ భేటీ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి పలు అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రధానంగా జిల్లాలోని ఆయా మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. అమృత్ పథకం కింద చేపట్టాల్సి ఉన్న మంచి నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి కొంత ప్రతిష్టంభన నెలకొని ఉందని ప్రజారోగ్య శాఖ ఈ.ఈ తిరుపతి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తేగా, ఆయన తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడే ఫోన్ లో సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ ను సంప్రదించి, ప్రతిష్టంభన తొలగిపోయేలా చొరవ చూపారు. అమృత్ పథకం పనులకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు మంజూరు చేస్తామని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. దీంతో మున్సిపల్ పట్టణాల్లో తాగునీరు, యూజీడీ వ్యవస్థను మెరుగుపరిచే పనులు త్వరలోనే ప్రారంభం అయ్యేందుకు ఆస్కారం ఏర్పడింది. ఇతర పలు అంశాలపై కూడా చర్చించిన ప్రభుత్వ సలహాదారు, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ భేటీలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు....





అక్షర విజేత,భీమవరం: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతా రామ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని రాహుల్ గాంధీకి శు భాకాంక్షలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

అనంతరం మాజీ ఎంపీ మాజీ టిటిడి చైర్మన్ కనుమూరి బాపిరాజు మరియు నియోజవర్గం ఇంచార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ మన భారత దేశం వ్యాప్తంగా భారత్ జూడో యాత్ర కాశ్మీర్ టు కన్యాకుమారి సుమారు నాలుగువేల కిలో మీటర్లు పాదయాత్ర చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ మరియు భారత్ న్యాయ పోరాటం కోసం 3000 కిలోమీటర్లు భారతదేశ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ కావడం మనకు గర్వకారణం సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి దీటుగా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన వ్యక్తి రాహుల్ గాంధీ అటు వంటి మహొన్నత వ్యక్తికి ఈ రోజు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అనేది చాలా ఆనందాయకం మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో మన భారతదేశానికి ప్రధానిగా కావాలని ప్రజలం దరూ కోరుకుంటున్నారు సందర్భంగా ఆయన తెలియ జేశారు అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు మరియు కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సోడదాసి సెల్వియా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రాజకీయా ల్లోకి ప్రజలకు సేవ చేయడం కోసం వచ్చిన వ్యక్తి మన రాహుల్ గాంధీ ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో భీమవరం గవర్నమెంట్ హాస్పిటల్లో సుమారు 150 మంది రోగులకు బ్రెడ్ మరియు బట్టర్ మిల్క్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆర్, కాంగ్రెస్ నాయకులు మద్దాల సాయి, పశ్చిమ గోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగ కేశవ్ బాబు,జిల్లా భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం.రవికుమార్, ఎ.వి రామరాజు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోడాదాసి సేల్వియా, పి .వి దుర్గారావు, కొల్లి సత్య శ్రీనివాస్ బి. గౌరినాయుడు, ఎం.డి రమేష్ ఎస్. దేవకుమార్ గంజాల సుబ్రమణ్యం గుండె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాకి ముసుగులో కీచకుడు

**కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక వేధింపుల ఆరోపణ.**

**మహిళ కానిస్టేబుల్ పై అత్యాచారం .**



అక్షర విజేత, మహాదేవపూర్:

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న భవానిసేనపై లైంగిక వేధింపుల గురి చేస్తున్నాడంటూపోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ కానిస్టేబుల్ పై వరుసగా అత్యాచారం చేశాడనిఎవరికైనా ఈ విషయం చెప్తే తుపాకీతో చంపేస్తానని బెదిరించాడని సదరు మహిళ కానిస్టేబుల్ఎస్పీని కలిసి తనగోడును వెల్లబోసుకుంటూ అతనిపై ఫిర్యాదు చేసింది. మహిళ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకుకాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో నిన్న రాత్రి ఇద్దరు డీఎస్పీలు, సీఐల విచారణలో ముగ్గురు మహిళ కానిస్టేబుళ్లను వేధించినట్టు నిర్దారణ చేయడం జరిగింది. పోలీస్ కస్టడీలో సదరు ఎస్సై భవానిసేన్లైంగిక వేధింపులకు పాల్పడినట్టు నిర్ధారించారు. అతనిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిఎస్సై సర్వీస్ రివాల్వర్ స్వాధీనం చేసుకున్న డిఎస్పీ గతంలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సమయంలోనూ ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెన్షన్ వేటు వేసిన ఉన్నతాధికారులు. అయిన అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. మహాదేవపూర్ స్టేషన్లో విధులు నిర్వహించిన సమయంలోనూ అనేక బెదిరింపులకు పాల్పడి వసూళ్లకు చేసినట్లు అసభ్యంగా ప్రవర్తిస్తూ ఫిర్యాదుకు వచ్చిన వ్యక్తులపై దురుసుగా మాట్లాడేవాడని అతని వ్యవహార శైలిపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. విషయం తెలుసుకున్నవెంటనే స్పందించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తప్పు చేస్తే సహించేది లేదని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రభుత్వం అతనిపై విచారణ జరిపి అతని సర్వీస్ నుండి తొలగించినట్లు సమాచారం. ప్రజలకు కష్టమొస్తే రక్షించాల్సిన పోలీసులే వక్రబుద్ధితో ఇలాంటి సంఘటనలకు పాల్పడడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చిగురుమామిడి లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత:చిగురుమామిడి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ కుటుంబం దేశానికి చేసిన సేవ మరువలేదని కొనియాడారు. రానున్న రోజుల్లో జాతీయ రాజకీయాలను రాహుల్ గాంధీ ప్రభావితం చేయబోతున్నారని పేర్కొన్నారు. భారతదేశ ఉజ్వల భవిష్యత్తుకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గికురు రవీందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధులు దాసరి ప్రవీణ్ కుమార్, ఐరెడ్డి సత్యనారయణ,జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి భారతీదేవి, నాయకులు శాబొద్దిన్, మహిపాల్ రెడ్డి, ఎలగందుల లక్ష్మణ్, నరేందర్ సింగ్, కక్కర్ల రవీందర్, గందే రాజయ్య, కానవేణి శివ కుమార్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల రమేష్, శ్రీనివాస యాదవ్, కావటి సంపత్, రాణా ప్రతాప్ సింగ్, వడియాల సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం ప్రారంభం

**-నేరుగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చు**

**-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని మారుతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయమును బుధవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పట్టణ ప్రజలు తమ సమస్యలు విన్నవించుకోవడానికి వినత పత్రం ఇవ్వడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ గానీ, ఎల్ఓసి ల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడి నుండే వారికి సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడు తుంద న్నారు. రేషన్ కార్డుల గురించి గానీ, కొత్త పెన్షన్లు గానీ ఇందిరమ్మ ఇల్లు, తమ వాడలో నీటి సమస్య, రోడ్డు సమస్య, సానిటరీ సమస్య ఎలాంటి సమస్య ఉన్న ఇక్కడి నుండి పరిష్కరించుకోవడానికి ఎంతగానో పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చాలా వరకు పూర్తి చేశామని పార్లమెంట్ ఎన్నికల వలన మరికొన్ని హామీలు అమలు చేయడానికి కొంచెం సమయం పడుతుంది అన్నారు. ఇకపై పూర్తిస్థాయిలో ప్రజా పాలనపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యకషుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి రత్నకర్, నగర అధ్యక్షుడు కేశవేణు, మాజీ డిప్యూటి మేయర్ ఎం.ఏ ఫహీమ్, కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

